ANDHRA JYOTI, VIJAYAWADA Regd; No. HVJ 37

ఆంధ్రజ్యోతి

ఎడిటర్ : నార్ల వెంకటేశ్వరరావు

ఉదయం ★★★ Telephones: 74212, 74343

సంపుటి 15
సంచిక 116

విజయవాడ, అక్టోబరు 28, 1974 సోమవారం

4 పేజీలు
25 పైసలు

103038

గాంధీజీ – బ్యాడ్మింటన్ ఆట

న్యూఢిల్లీ, అక్టోబరు 27— మహాత్మా గాంధి ఒకసారి సరోజినీ నాయుడుతో బ్యాడ్మింటన్ ఆడారు. శ్రీమతి సరోజినీనాయుడుకు ఎడమ చేతితో ఆడే అలవాటు. మొదటగా ఆమె బంతిని కొట్టారు.

అయితే గాంధీజీ కూడా ఎడమ చేతితో బ్యాట్ పట్టుకుని వుండడం చూసి శ్రీమతి సరోజినీనాయుడు నవ్వు ఆపుకోలేకపోయారట. గాంధీజీకి అటరాదని అన్నారట. అప్పుడు గాంధీజీ, కుడిచేతితో ఆడి శ్రీని ఓడించితే ఏమి న్యాయమని తాను ఎడమ చేతితో ఆడుతున్నట్టు చెప్పారట. ఈ విషయాన్ని ప్రముఖ ఎడిటరు శ్రీ జె.ఎన్. సాహ్నీ "భారతీయ పత్రికల గురించిన వాస్తవం" అన్న గ్రంథంలో వివరించారు.

GANTA BRAND CIGARS

ఘంటచుట్టలు

శ్రేష్ఠమైనవి

ఎందుకంటే ఇవి ఇతర చుట్టలవలె మా అమూల్యమైన రాజాలం అనే ఉమ్మివి విస్తారంగా వియటకు పోనీయక మా కీర్తికి తోడ్పడును.

Depot:
N.H.R. Nagar,
4 Lane, GUNTUR.

రేవతి టుబాకో కంపెనీ,
గోలిగూడ, హైద్రాబాద్ (A.P.)

ఇండో-అమెరికన్ స్నేహసంబంధాలు

ప్రధానితో తమ సంప్రతింపులవల్ల పటిష్ఠం కాగలవని న్యూఢిల్లీ రాగానే డాక్టర్ హెన్రీ కిసింజర్ ప్రకటన

న్యూఢిల్లీ, అక్టోబరు 27— ఇప్పటికే పటిష్ఠంగా వున్న ఇండో-అమెరికన్ సంబంధాలు, తాను భారత ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధితో, తదితర భారత ప్రభుత్వ నాయకులతో జరపనున్న చర్చలవల్ల మరింత దృఢతరం కాగలవన్న ఆశాభావాన్ని నేటి సాయంత్రం ఇక్కడికి వచ్చిన అమెరికా విదేశాంగ మంత్రి డాక్టర్ హెన్రీ కిసింజర్ ప్రకటించారు.

ఢిల్లీ విమానాశ్రయంలో ఘనస్వాగతం

అమెరికా విదేశాంగ మంత్రి డాక్టర్ హెన్రీ కిసింజర్ భారత ప్రధాని మరియు నాయకులతో ప్రధానమైన చర్చలు జరిపే నిమిత్తం నేటి సాయంత్రం ఇక్కడికి రాగా ఆయనకు ఢిల్లీ విమానాశ్రయం వద్ద సాదరపూర్వకమైన స్వాగతం లభించింది.

ఉన్నత స్థాయి ప్రతినిధివర్గంతోపాటు శ్రీమతి నాన్సీ కిసింజర్ కూడా డాక్టర్ కిసింజర్ వెంట వచ్చారు.

విదేశాంగ మంత్రి శ్రీ వై. బి. చవాన్, వ్యవసాయ శాఖ మంత్రి శ్రీ జగ్‌జీవన్‌రామ్, ఇతర సీనియర్ ప్రభుత్వోద్యోగులు డాక్టర్ కిసింజర్ బృందానికి స్వాగతం చెప్పారు.

గౌరవం ఇచ్చిపుచ్చుకునే రీతిలో సంబంధాలు

శ్రీ చవాన్ ఉద్ఘాటన

న్యూఢిల్లీ, అక్టోబర్ 27—'అమెరికా' ఇండియాల మధ్య విభేదాలు లేవు అని చెప్పడం వ్యర్థం అయిన వ్యక్తికి, సమానత్వం, పరస్పర గౌరవం, ఉభయ దేశాల ప్రయోజనాల ప్రాతిపదికపై రెండు దేశాల మధ్య నిర్దిష్టమైన, నిర్మాణాత్మకమైన సంబంధాలు ఏర్పాటుచేసుకోవలసిన అవసరాన్ని మేము ఉభయులం గుర్తించాము"

అని భారత విదేశాంగ మంత్రి శ్రీ వై. బి. చవాన్ నే డిక్కడ చెప్పారు.

భారతదేశాన్ని సందర్శిస్తున్న అమెరికా విదేశాంగ మంత్రి డాక్టర్ హెన్రీ కిసింజర్ గౌరవార్థం నేటి రాత్రి ఏర్పాటుచేసిన విందు సందర్భంగా ప్రసంగిస్తూ శ్రీ చవాన్ పై విధంగా చెప్పారు.

మాస్కో చర్చలు : కిసింజర్ సంతృప్తి

మాస్కో, అక్టోబర్ 27— యూరప్, ఆసియాలలో తన నెల రోజుల పర్యటన కొనసాగించే నిమిత్తం అమెరికా విదేశాంగ మంత్రి హెన్రీ కిసింజర్ భారత కాలమానం ప్రకారం నేటి ఉదయం 11-30 గంటలకు ఇక్కడనుంచి ఢిల్లీ వెళ్ళారు.

ఢిల్లీ బయలుదేరేముందు ఆయన పత్రికలవారితో మాట్లాడుతూ, సోవియెట్-అమెరికా సంబంధాలు సంబంధించిన అన్నివిషయాలు గురించి, అంతర్జాతీయ వ్యవహారాల గురించి తాను సోవియెట్ నాయకులతో చర్చించినట్టు చెప్పారు.

సోవియెట్ నాయకులతో చర్చలు తనకు సంతృప్తికరంగా వున్నాయని, మంచి పురోభివృద్ధి సాధించినట్టు తాను భావిస్తున్నానని డాక్టర్ కిసింజర్ చెప్పారు.

సోవియెట్ నాయకులతో తాను జరిపిన చర్చల వివరాలను వెల్లడించడానికి ఆయన నిరాకరించారు.

డాక్టర్ కిసింజర్‌కు గ్రోమికో విడ్కోలు

విమానాశ్రయంలో డాక్టర్ కిసింజర్‌కు సోవియెట్ విదేశాంగ మంత్రి శ్రీ గ్రోమికో, భారత రాయబారి డాక్టర్ కె. ఎన్. షెల్వంకర్ ప్రభృతులు విడ్కోలు చెప్పారు.

సోవియెట్ నాయకులతో డాక్టర్ కిసింజర్ జరిపిన చర్చలలో ఆర్థిక సంబంధాలలోను, విదేశాంగ విధానానికి సంబంధించి కొన్ని ప్రధానమైన సమస్యలలోను పురోభివృద్ధి సాధించినప్పటికి, కీలక అయుధాల పరిమితి సమస్యపై ఎట్టి అంగీకారం కుదరలేదనివరిశీలకులు అభిప్రాయపడుతున్నారు.

కీలక అయుధాల పరిమితి గురించి గత రాత్రి సుదీర్ఘమైన చర్చలు జరిగాయి. సోవియెట్ నాయకులు ఈ సమస్యపై ఉన్నత స్థాయిలో సంప్రతింపులు జరిపారు.

డాక్టర్ కిసింజర్, బ్రెజ్నెవ్‌లు కూడా 90 నిమిషాలపాటు ఈ సమస్య గురించి రహస్య చర్చలు జరిపారు.

ఈ సమస్యపై రెండు దేశాల మధ్యగల

(మిగతా 2వ పేజీలో)

నేడు ఢిల్లీ వస్తున్న అమెరికా విదేశాంగ మంత్రి డా॥లో న్యూఢిల్లీలో ప్రధాని ఇందిరతో సమావేశం జరిపినప్పటి దృశ్యం

మిస్ మృదులా సరాబాయి మరణం

న్యూఢిల్లీ, అక్టోబర్ 27— ప్రముఖ సంఘసేవకురాలు, చాలాకాలంగా షేక్ అబ్దుల్లాకు నమ్మినబంటులుఅయిన మిస్ మృదులా సరాబాయి నేటి ఉదయం మరణించారు. ఆమె వయసు 63 సంవత్సరాలు.

మిస్ సరాబాయిని గత 18 వ తేదీన అస్వస్థత, తీవ్రఉద్విగ్నత కారణంగా అఖిల భారత వైద్యశాస్త్ర సంస్థలో చేర్చారు.

ఆమె పరిస్థితి కడచిన మూడు రోజులుగా ప్రమాదకరంగా వుంటూవచ్చి, నేటి ఉదయం అసువులుబాసింది.

ఆమె భౌతికకాయానికి నేటి సాయంత్రం ఇక్కడి విద్యుత్ శ్మశానవాటికలో అంత్యక్రియలు జరుగుతాయని మిస్ సరాబాయి కార్యదర్శి చెప్పారు.

మృదుల సరాబాయి సేవలు

జమ్ము-కాశ్మీర్ రాష్ట్రం ఇండియాలో విలీనం చేయాలని, రాష్ట్రానికి మరింతగా స్వయం నిర్ణయాధికారం కావాలని షేక్ అబ్దుల్లా, ఆయన స్థాపించిన జాతీయ మహాసభ నిరహించిన ఉద్యమాలలో మిస్ మృదులా సరాబాయి నిర్వహించిన పాత్ర అమెను మరువలేని వ్యక్తిగా చేస్తుంది.

1911 మే ఆరున జన్మించిన మిస్ సరాబాయి గ్రామీణ మహిళా సేవను తనకు ప్రీతి పాత్రమైన అంశంగా ఎన్నుకొన్నది. 1944 లో ఏర్పడిన కస్తూర్బా గాంధి జాతీయ స్మారక ట్రస్టుకు ఆమె తొలి వ్యవస్థాపక కార్యదర్శి.

దేశ విభజన సమయంలో పరిహద్దుకు ఇరువైపుల, దిగబడిపోయిన హిందూ, ముస్లిం, సిక్కు స్త్రీలకు పునరావాసం కల్పించడంలో ఆమె పాటుపడింది.

అహ్మదాబాదుకు చెందిన ప్రముఖ జౌళి పారిశ్రామికవేత్త స్వర్గీయ అంబాలాల్ అమెతండ్రి. స్వర్గీయ విక్రమ్ సరాబాయికి ఆమె సోదరి. 1920లో సహాయ నిరాకరణోద్యమంలోమిస్ సరాబాయి పాల్గొన్నారు. అనంతరం సబర్మతి ఆశ్రమంలో గాంధీజీ శిష్యురికం స్వీకరించారు.

ప్రధాని సంతాపం

ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి నేడు మిస్ మృదులా సరాబాయి గృహానికి వెళ్ళి, ఆమె తల్లి, మిగతా కుటుంబసభ్యులకు తమ సానుభూతిని తెలియజేశారు.

దొంగ రవాణా నిరోధానికి రెండు గస్తీ నౌకలు

బొంబాయి తీరంలో కేంద్ర ఆర్థిక శాఖ స్టేట్ మంత్రి శ్రీ ముఖర్జీచే ప్రారంభోత్సవం

బొంబాయి, అక్టోబర్ 27— దొంగ రవాణా కార్యకలాపాలను నిరోధించడానికి, వేగంగా పయనించే రెండు గస్తీనౌకలకు దుర్గ, కాళి—ఆర్థిక శాఖ స్టేట్ మంత్రి శ్రీ ప్రణాబ్ ముఖర్జి నేడు ప్రారంభోత్సవం చేశారు.

ఈ నౌకలను నార్వేనుంచి దిగుమతి చేసుకొన్నారు. మొత్తం 20 నౌకలను దొంగ రవాణాను అరికట్టడానికి వినియోగిస్తారు.

ఈ నౌకలలో రేడికపాటి మరతుపాకులు, రాడార్, వైర్‌లెస్ యంత్ర పరికరాలు అమర్చారు.

సెంట్రలు ఎక్సయిజ్ బోర్డు సభ్యుడు శ్రీ ఎం.జి. అప్రాల్ మాట్లాడుతూ పశ్చిమ తీరాన, తమిళనాడు తీరంలోకూడా ఇట్టినౌకలను ప్రవేశపెట్టనున్నట్టు చెప్పారు.

ఆరుకిలోల బంగారం రెండు క్వింటాల్స్ వెండి స్వాధీనం

ఖండ్వా, అక్టోబరు 27— భార్గోన్ జిల్లాలోని బస్వాపక్ గ్రామంలో విన్న ఒకవ్యాపారి ఇంటిపై సెంట్రల్ ఎక్సయిజ్ అధికారులు దాడిచేసి ఆరు కిలోల బంగారం, రెండు క్వింటాల్స్ వెండి స్వాధీనంచేసుకొన్నట్టు నే డిక్కడకు వార్తలు అందాయి.

యు. పి. లో 3.70 కోట్ల గుప్తధనం, ఆభరణాలు పట్టివేత

లక్నో, అక్టోబర్ 27— గత ఏప్రిల్ నుంచి ఇప్పటి వరకు ఉత్తరప్రదేశ్‌లో వివిధ ప్రదేశాలలో జరిగిన దాడులలో 3.70 కోట్ల రూపాయల విలువచేసే గుప్తధనం, ఆభరణాలు అదాయం పన్ను అధికారులు స్వాధీనం చేసుకొన్నట్టు విన్న ఇక్కడ అధికార ప్రతినిధి చెప్పారు.

'రత్నకోడు' వరదలో ఇద్దరి మృతి

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

ఇందూరు, అక్టోబరు 27— దివి తాలూకా లింగారెడ్డిపాలెం గ్రామంవద్ద 'రత్నకోడు' అనే మిరుగు కాల్వ ఇటీవల వర్షాలు పొంగి పారుతుండగా మందపాకనుంచి లింగారెడ్డిపాలెం వస్తున్న దాసరి పేరయ్య (50 సంవత్సరాలు), తొన్నా గోపాలస్వామి (30 సంవత్సరాలు) అనే ఇద్దరు వ్యక్తులు ఆ వరదలో కొట్టుకొనిపోయినట్టు నే డిక్కడ తెలిసింది.

24 వ తేదీ సాయంత్రం ఏరు వరదలో కొట్టుకొనిపోగా 25 వ తేదీ సాయంత్రం ఆ ప్రదేశానికి మైలు దూరంలో పేరయ్య మృతదేహాన్ని, ఫర్లాంగ్ దూరంలో గోపాలస్వామి మృతదేహాన్ని కనుగొన్నారు.

లింగారెడ్డిపాలెం వద్ద ఉన్న [illegible] (డైక్స్)పై వంతెన [illegible] వరదలు వచ్చినపుడు ఇట్టి దుర్ఘటనలకు దారితీస్తున్నదని ఆ గ్రామం సర్పంచ్ శ్రీ దాసరి భావన్నారాయణ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

అమెరికాతో సత్సంబంధాలకై ఇండియా కృషి : ప్రధాని వివరణ

న్యూఢిల్లీ, అక్టోబర్ 27— అమెరికా విదేశాంగ మంత్రి డాక్టర్ కిసింజర్ ఇండియా పర్యటన రెండు దేశాల మధ్య మరింత సుహృద్భావానికి తోడ్పడగలదన్న ఆశాభావాన్ని ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి వ్యక్తం చేశారు.

ప్రముఖ ఆంగ్ల దినపత్రిక "నేషనల్ హెరాల్డ్"కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆమె మాట్లాడుతూ ఇలా అన్నారు :

"అమెరికాతో సత్సంబంధాలకు ఇండియా ఎల్లప్పుడూ ప్రయత్నిస్తూనే వుంది. దురదృష్టవశాత్తూ మన వ్యూహంలో ఇండియా అంత కీలకమైనది కాదని అమెరికా పరిగణించింది. ఈ విషయమై పునరాలోచించవలసిన బాధ్యత ఆ దేశానిదే.

"ఎవరైనా వారికి వారు పెక్కు కారణాలు పూపెట్టారు. ముందు ఇండియాను కమ్యూనిజం నుంచి కాపాడుతున్నామని చెప్పారు. ఆ తర్వాత వారు పూర్తిగా పీకింగ్ అనుకూలురుగా మారారు. బంగ్లాదేశ్ సంక్షోభ కాలంలో చైనాతో తమ సామరస్యాన్ని చెడగొట్టుకొనే ఆలోచన చేస్తారు. చైనాతో అమెరికా సామరస్యానికి పాకిస్తాన్ వారధివలె వ్యవహరిస్తున్నది కాబట్టి ఇండియాతో మైత్రి నెరపకూడదని చెప్పారు. ఇవన్నీ చాలా వింత కారణాలు. మంచో అమెరికా మైత్రి చైనాతోగాని పరదేశాలతోగాని వారి మైత్రికి భంగకరంకాదు. ఇండియా ప్రమేయం లేకుండా ఈ ప్రాంతంలో సుస్థిరత నెలకొనజాలదు. పురోభివృద్ధి సాధ్యపడదు పాకిస్తాన్‌ను. మన దేశాన్ని ఒకే పద్ధతిగా పరిగణించడం తగదు. మనది చాలా పెద్ద దేశం. మనము చాలా పెద్ద ప్రమాదాలను ఎదుర్కొనవలసి వుంటుంది.

"మనము ఏదైనా కోరినప్పుడు దానిపై పెద్ద వివాదం చెలరేగుతున్నది. మనమై లేఖోని ప్రతిష్ఠలకు ప్రాధాన్యమిచ్చి మన్యమన్ జరిపేందుకు కూడా వెనుదీయక సరం తీర్చమని అడగడానికి వెనుదీయరోను. మన అవసరాలకోసం మరొక దేశాన్ని అడగడం యాచించడం కాబోదు. గతంలో అమెరికా మంచి సహాయాన్ని స్వీకరించాము. మన అవసరాల పరిధిలో భవిష్యత్తులో కూడాసహాయం చేయాలని అమెరికా అభిలషిస్తే, ఆ సహాయాన్ని ఆమోదిస్తాము. అయితే ఈ విషయంలో తమ విధానాలను నిర్ణయించుకొనవలసింది అమెరికా మాత్రమే."

అణ్వస్త్రరహిత మండలంగా దక్షిణాసియా

భుట్టో ప్రతిపాదనపట్ల సోవియెట్ రష్యా మౌనం

పాకిస్తాన్ ప్రధాని మాస్కో సందర్శన ఆర్థిక సహకారానికి మాత్రమే తోడ్పడినట్టు భావన

మాస్కో, అక్టోబర్ 27— దక్షిణాసియాను అణ్వస్త్రరహిత మండలం చేయాలన్న భుట్టో ప్రతిపాదనకు సోవియెట్ యూనియన్‌లో ఎట్టి మద్దతు లభించలేదు. ఉప ఖండంలోని దేశాల మధ్య సాధారణ సంబంధాలు నెలకొల్పడానికి జరుగుతున్న కృషికి మాత్రం సోవియెట్ నాయకుల ప్రశంస లభించింది.

ప్రధాని భుట్టో సోవియెట్ యూనియన్ పర్యటన అనంతరం వెలువడిన సంయుక్త ప్రకటనలో దక్షిణాసియాను అణ్వస్త్రరహిత మండలంగా చేయాలన్న భుట్టో ప్రతిపాదన గురించి ప్రస్తావించలేదు. అయితే ఇండియా పాకిస్తాన్ మధ్య అవరిష్కృతంగా వున్న సమస్యలన్నీ సిమ్లా ఒప్పందం పరిధిలో పరిష్కారం కావాలన్న ఆశాభావాన్ని మాత్రం ఆ సంయుక్త ప్రకటనలో వ్యక్తం చేశారు.

ఉపఖండంలో పరిణామాలకు ఆ సంయుక్త ప్రకటనలో ప్రశంసించారు.

ఉపఖండంలో సాధారణ పరిస్థితి నెలకొనడానికి నాల్గు ఒప్పందాలు—సిమ్లా ఒప్పందం, ఢిల్లీ ఒప్పందం, త్రైపాక్షిక ఒప్పందం, ఇస్లామాబాద్ ఒప్పందం—తోడ్పడినట్టు ఆ సంయుక్త ప్రకటనలో పేర్కొన్నారు.

సోవియెట్ యూనియన్‌కు సన్నిహిత సంబంధాలుగల అఫ్ఘానిస్తాన్ గురించి ఈ సంయుక్త ప్రకటనలో ప్రస్తావిస్తూ "శాంతియుత సహజీవన సూత్రాల ప్రాతిపదికగా సంప్రతింపుల ద్వారా పాకిస్తాన్, అఫ్ఘనిస్తాన్‌ల మధ్య విభేదాలు పరిష్కారం కావాలన్న ఆశాభావాన్ని పాకిస్తాన్, సోవియెట్ యూనియన్‌లు వెలిబుచ్చాయి.

ద్వైపాక్షిక సంబంధాలు

ద్వైపాక్షిక సంబంధాల గురించి ప్రస్తావిస్తూ శాంతియుత సహజీవన సూత్రాల ప్రాతిపదికపై సోవియెట్ యూనియన్, పాకిస్తాన్‌ల మధ్య స్నేహసంబంధాలు పెంపొందగలవన్న విశ్వాసాన్ని సంయుక్త ప్రకటనలో వ్యక్తంచేశారు.

వియత్నాం నుంచి గినినిసావు వరకు ప్రస్తుత అంతర్జాతీయ సమస్యల గురించి ఈ సంయుక్త ప్రకటనలో ప్రస్తావించారు.

సోవియెట్ యూనియన్‌లో భుట్టో పర్యటన ఆ దేశంలో పాకిస్తాన్ ఆర్థిక సంబంధాలను మెరుగుపరచుకోవడానికి తోడ్పడినట్టు పరిశీలకులు భావిస్తున్నారు.

దక్షిణాసియాను అణ్వస్త్ర రహిత మండలంగా ప్రకటించాలన్న సమస్యపైన, అఫ్ఘనిస్తాన్‌తో పాకిస్తాన్ సంబంధాల విషయంలోను రష్యా, పాకిస్తాన్‌ల మధ్య ఏకాభిప్రాయం కుదిరిన సూచనలులేవు.

ఈ విషయం సంప్రతింపులు నిర్మొగమాటంగా జరిగాయని ఆ సంయుక్త ప్రకటనలో ఉపయోగించడంతో స్పష్టమౌతున్నది. "నిర్మొగమాటం" అన్న పదాన్ని సోవియెట్‌యూనియన్ నియోగించడమంటే అది రెండు పక్షాలమధ్య ఏకాభిప్రాయం జరగకపోవడాన్ని తెలియజేస్తుంది.

ప్రధాని భుట్టో టెహరాన్ ఆగమనం

టెహరాన్, అక్టోబర్ 27— పాకిస్తాన్ ప్రధాని భుట్టో మాస్కో నుంచి ఇస్లామాబాద్ తిరిగి వెడుతూ నిన్న ఇక్కడకు వచ్చారు. ఆయన ఇరాన్‌లో 21 గంటలు గడుపుతారు

ప్రధాని భుట్టో నిన్న ఇక్కడ ఇరాన్ రాజుతో గంటన్నపు చర్చలు జరిపారు.

పాకిస్తాన్ రేడియో వ్యాఖ్య

న్యూఢిల్లీ, అక్టోబరు 27 — ప్రధాని భుట్టో సోవియెట్ నాయకులతో జరిపిన చర్చలు జయప్రదమైనవని, రెండు దేశాల మధ్య సంబంధాలను మెరుగుపరిచడంలో నూతనాధ్యాయం ప్రారంభమైనదని ఎ.పి.పి. వార్తా సంస్థ వ్యాఖ్యానించింది. ఈ వ్యాఖ్యను పాకిస్తాన్ రేడియో నేడు ప్రసారం చేసింది.

సిమ్లా ఒప్పందానికి అనుగుణంగా ఇండియా, పాకిస్తాన్‌లు తమ మధ్య అవరిష్కృతంగావున్న సమస్యలను పరిష్కరించుకొనాలని సంయుక్త ప్రకటనలో పేర్కొనడం ద్వారా దక్షిణాసియాలో సుస్థిర శాంతికి జమ్ము కాశ్మీర్ సమస్య పరిష్కారం అవసరమని కూడా సూచించినట్టు కాగలదని ఆ వార్తా సంస్థ పేర్కొన్నది.

కార్మికులపై కక్ష సాధించే యజమానులపై తీవ్ర చర్యలు : కార్మిక మంత్రి శ్రీ టి. అంజయ్య హెచ్చరిక

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

హైదరాబాద్, అక్టోబర్ 27— కార్మికుల పట్ల కక్షసాధింపు పైఖరి నవలంబిస్తున్నట్లు, తరచుగా లాకౌట్లు ప్రకటిస్తున్నట్లు కనుగొనబడే యజమానులకు దేశ రక్షణ నిబంధనలు అమలు వర్తింపచేయడం జరుగగలదని కార్మికమంత్రి శ్రీ టి. అంజయ్య నేడిక్కడ ప్రకటించారు.

ఆంధ్రప్రదేశ్ ప్రజారోగ్య శాఖ, హాస్పిటల్స్ ఉద్యోగుల సంఘం రజతోత్సవాలను పురస్కరించుకొని ప్రకాశం హాలులో నిన్న జరిగిన ఒక కార్యక్రమంలో ప్రసంగిస్తూ శ్రీ అంజయ్య, యజమానుల బెదరింపులకు ప్రభుత్వం లొంగిపోదని, వారిపై ప్రానిహ్యమన్ జరిపేందుకు కూడా వెనుదీయక తన ప్రారంభోత్సవ ఉపన్యాసంలో సూచించారు

ముందుకు పోగలదని హెచ్చరించారు.

ఈ కార్యక్రమాలకు కేంద్ర ఉపమంత్రి శ్రీ జి. వెంకటస్వామి ప్రారంభోత్సవం జరుపగా, యూనియన్ ప్రెసిడెంట్ శ్రీ మహమ్మద్‌గౌస్ అధ్యక్షతవహించారు.

దేశంలో తదితర ప్రాంతాలలో సూపర్‌బజార్లు ఏ తీరున నిర్వహిస్తున్నది అధ్యయనంచేయడానికి ఒక కమిటీని ఏర్పాటుచేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని, ప్రస్తుతం మన రాష్ట్రంలో నిర్వహిస్తున్న సూపర్‌బజార్ల నిర్వహణను మెరుగుపరచడానికి ఈ కమిటీ సూచనలు చేయగలదని ఆయన చెప్పారు.

ఐ.ఎన్.టి.యు.సి.ని పునర్వ్యవస్థీకరించాలని కేంద్ర మంత్రి శ్రీ వెంకటస్వామి తన ప్రారంభోత్సవ ఉపన్యాసంలో సూచించారు

ఉత్తర ఎమెన్‌లోని భారత రాయబారి మృతి

నాసా, అక్టోబర్ 27— ఉత్తర ఎమెన్‌లోని భారత రాయబారి నజీర్ హుస్సేన్ నిన్న హృద్రోగంవల్ల మరణించారు.

జైపూర్ మాజీ మహారాణి నగల దోపిడీ: న్యూయార్క్‌లో నైట్‌క్లబ్‌వద్ద దురంతం

న్యూయార్క్, అక్టోబర్ 2 — జైపూర్ మాజీ మహారాణి శ్రీమతి గాయత్రీదేవి, ఆమె మిత్రులు ముగ్గురితో కలిసివస్తున్న కారులో ఒక దొంగ దొరబడి తుపాకిచూపి, వారి ఒంటిపైవున్న నగలు ఒలుచుకుపోయాడు. వజ్రాలు, వైఢూర్యాలు పొదిగిన ఈ నగల విలువ 50 వేల డాలర్లు (సుమారు ఐదులక్షల రూపాయలు) వుంటుంది.

వాల్‌డ్రోఫ్-ఆస్టోరియా హోటల్‌లో "ఎప్రిల్ ఇన్ పారిస్" అనే నృత్యం తలకించి తిరిగి వస్తుండగా ఈ దోపిడీ జరిగింది. దోపిడీ ఆమె [illegible] వున్న జెట్-సెట్ ఎస్ మొదలో కిల్‌వద్ద అగారు.

అదే అదనుగా దుండగుడు కారులో దూరబడి, కారును నిర్జన ప్రదేశానికి తీసుకువెళ్ళవలసిందిగా తుపాకి చూపి, బెదరించాడు. కారు అక్కడకు వెళ్ళాక, నగలను దోచుకుని ఆ వెనుకనేవస్తున్న తన సహదరుని కారులోపారిపోయాడు.

శ్రీమతి గాయత్రీదేవి కారులో వస్తున్న మిత్రులలో ఒకరు శ్రీమతి హారిట్ డి రోజిరీ. ఆమె పారిస్. న్యూయార్క్‌లో అమవాతన నగల దుకాణంగా ప్రసిద్ధి పొందిన హారీ విన్‌స్టన్ సంస్థకు చెందిన విస్కౌంట్ పాల్ డి రోజిరీ భార్య.

దొంగ శ్వేతజాతీయుడుగా చెప్పబడుతున్నది. అతని వయసు 40 ఏళ్ళు వుంటుందని. నల్లని సూట్‌లో వున్నాడని వర్ణించబడింది.

కత్తిపోట్లకు దారితీసిన ప్రేమ వ్యవహారం

విశాఖలో సంఘటన

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

విశాఖపట్టణం, అక్టోబర్ 27 — ప్రేమ వ్యవహారంలో అభిప్రాయభేదాలు రావడంలో మూడవ సంవత్సరం మెడిసిన్ చదువుతున్న శ్రీకాంత్ అనే విద్యార్థి, మూడవ సంవత్సరం మెడిసిన్ చదువుతున్న కుమారి రాజశ్రీ అనే విద్యార్థిని కత్తితో పొడిచాడు.

అఫీషియల్ కాలనీలోని తమ ఇంటిలో రాజశ్రీ నిద్రిస్తుండగా శ్రీకాంత్ ఈ అఘాయిత్యానికి పాడిగట్టినట్టు తెలుస్తున్నది.

ఆమె పీపుపైన అంగుళంన్నర లోతున కత్తిపోట్లు వున్నాయి ఆమెను కింగ్‌జార్జి ఆస్పత్రిలో చేర్చారు. ప్రమాద పరిస్థితి నుంచి ఆమె బయటపడింది.

హేగ్ సమీపంలో ఖైదీలచే 26 మంది నిర్బంధం

హేగ్, అక్టోబర్ 27—హేగ్ సమీపంలోని షిపెనిజెన్ ఖైదువద్ద నల్గురు సాయుధ ఖైదీలు 26 మందిని నిర్బంధంలో వుంచారు. ఈ ఖైదీలలో శిక్షపడిన పాలస్తీనా దౌర్జన్యవాదులూ వున్నారు.

ఈ ఖైదీలు పెక్కు కోర్కెలు కోరుతున్నారు. దచ్ రాజధానిలోని ఒక ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న పాలస్తీనా దౌర్జన్యవాదిని తమలో చేర్చాలన్నది వారి కోర్కెలలో ఒకటి.

నిర్బంధితులలో ఒక మహిళా కారి, శ్రీలు, పిల్లలు, జైలుగార్డులు కలరని పోలీసు అధికులు చెప్పారు.

అయితే ఇప్పటివరకు ఎట్టి కాల్పులు జరగడలేదనికూడా ఆ అధికారులుచెప్పారు.

నల్గురు సాయుధ ఖైదీలలో ఇద్దరు పాలస్తీనావారు. వారికి డచ్ కోర్టు జూన్ ఆరవ తేదీన శిక్ష విధించింది.

అరబ్ దేశానికి చెందిన రాయబారితో కాని, కాన్సల్‌తో కాని చర్చలకు తమకు అవకాశం కల్పించాలని ఆ ఖైదీలు కోరుతున్నారు.

జైలులోని ఒక గదిలో ప్రార్థన జరుగుతున్న సమయంలోఆ 26 మందిని ఈనల్గురు ఖైదీలు నిర్బంధించారు. ఖైదీలు. నిర్బంధితులు నేటి ఉదయం వరకు ఆ గదిలోనే వున్నారు మరి తొమ్మిదిమంది ఖైదీలు అక్కడనుంచి వెళ్ళడానికి అనుమతించారు.

హేగ్‌నుంచి మెజిస్ట్రేట్, పోలీసు చీఫ్ కమిషనర్ ఆ జైలుకు హుటాహుటిని వెళ్ళారు.

వివిధశాఖల ఉద్యోగులచే రాఫిల్స్ నిర్వహణ

ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు సలహా

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

హైదరాబాదు, అక్టోబరు 27— ఇటీవల పోలీసు రాఫిల్ నిర్వహించిన పద్ధతులలో తాము కూడా ఒక రాఫిల్ నిర్వహించగలరేమో ఆలోచించవలసిందని ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు నేడు వివిధ శాఖల ఉద్యోగులకు సలహాఇచ్చారు.

భాగ్యలక్ష్మి లాటరీ మొదటి డ్రా సందర్భంగా ఏర్పాటుచేసిన సభలో ప్రసంగిస్తూ ముఖ్యమంత్రి ఈ సలహా ఇచ్చారు.

సభకురాష్ట్ర ఆర్థికమంత్రి శ్రీపి. రంగారెడ్డి అధ్యక్షతవహించారు.

పోలీసు రాఫిల్‌ద్వారా 70 లక్షల రూపాయలు వచ్చిందని, ఇందువల్ల ప్రతి సంవత్సరం 10 లక్షల రూపాయల ఆదాయం వస్తుందని శ్రీ వెంగళరావు చెప్పారు.

ఈ మొత్తాన్ని పోలీసు జవాన్ల పిల్లల సంక్షేమానికి, ఇబ్బందులలో వున్నవారికి సహాయం చేయడానికి ఖర్చు చేస్తారు.

స్టేట్ లాటరీల ద్వారా ప్రభుత్వానికి వచ్చే మొత్తాలను ఆస్పత్రులు, విద్య వంటి కార్యక్రమాలకు ఆర్థిక సహాయం చేయడం సంక్షేమ కార్యక్రమాలకు, బలహీనవర్గాల పరిస్థితి మెరుగుపరచే కార్యక్రమాలకు ఖర్చుచేయడం జరుగుతుందని శ్రీ వెంగళరావు చెప్పారు.

ఆర్థికమంత్రి శ్రీ పి. రంగారెడ్డి మాట్లాడుతూ, తక్షణ ప్రాతిపదికపై పరిష్కరించవలసిన సమస్యలు ఎక్కువైనందున అన్ని కార్యక్రమాలకు ఆర్థిక సహాయం చేయడం రాష్ట్ర ప్రభుత్వానికి ఒక్కదానికే సాధ్యం కాదని, అందువల్ల లాటరీల ద్వారా వచ్చే ఆదాయం, ప్రజాహిత కార్యక్రమాలలో అవకాశంలేని కొన్ని తక్షణ కార్యక్రమాలను చేపట్టడంలో ప్రభుత్వానికి తోడ్పడుతుందని చెప్పారు.

లాటరీలు నిర్వహిస్తున్నందుకు సీపీ నటుడు శ్రీ ఎన్. టి. రామారావు ప్రభుత్వాన్ని అభినందించారు. వాస్తవానికి లాటరీలు నిర్వహించడం ప్రభుత్వం ఎప్పుడో నిర్ణయించి ఉండవలసిందని అయన అన్నారు. లాటరీలు జయప్రదం కావడంలో సుప్రదాయంలోని సినీ కళాకారులు సహకరిస్తారని ఆయన హామీ యిచ్చారు.

మాజీ ప్రధాన న్యాయమూర్తి శ్రీ ఎం. జి. గోపాలరావు ఎక్కోటే మాట్లాడుతూ, లాటరీల ద్వారా వచ్చే ఆదాయాన్ని ప్రజల సంక్షేమంకోసం ఖర్చు చేయడం జరుగుతుందని చెప్పారు.

సంక్రాంతి డ్రా టిక్కెట్లను ఏజెంట్లకు విడుదల చేయటానికి ముఖ్యమంత్రి ప్రారంభోత్సవం చేశారు.

స్టేట్ లాటరీ శాఖ డైరెక్టర్ శ్రీ టి. ఎస్. రామచంద్రరావు వందన సమర్పణ చేశారు.

23 వేల టన్నుల న్యూస్‌ప్రింట్ దిగుమతి

కొచ్చిన్, అక్టోబర్ 27— దాదాపు 23 వేల టన్నుల రష్యన్ న్యూస్‌ప్రింట్‌తో "మారెస్టరేజీ" అనే వాణిజ్య నౌక నేడు ఇక్కడికి చేరింది.

సోవియెట్ యూనియన్‌నుంచి ఒకేసారి ఇంత మొత్తంలో న్యూస్‌ప్రింట్ ఇక్కడికి ఇదివరకెన్నడు దిగుమతి కాలేదని పోర్టు ట్రస్టు వర్గాలు తెలియజేశాయి.

భాగ్యలక్ష్మి లాటరీఫలితాలు

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

హైదరాబాద్, అక్టోబరు 27— ప్రథమ ఆంధ్రప్రదేశ్ స్టేట్ లాటరీ"

1974 అక్టోబర్ 28 సోమవారం
శ్రీ ఆనంద నామ సంవత్సర
ఆశ్వయుజ శుద్ధ త్రయోదశి
త్రయోదశి: తె॥ 5-05
ఉత్తరాభాద్ర: తె॥ 4-36
వర్జ్యం: మ॥ 12-00నుంచి 2-34 వరకు

* * *

1974 అక్టోబర్ 29 మంగళవారం
శ్రీ ఆనంద నామ సంవత్సర
ఆశ్వయుజ శుద్ధ చతుర్దశి
చతుర్దశి: పూర్తి
రేవతి: తె॥ 5-55
వర్జ్యం: సా॥ 5-10 నుంచి 6-52 వరకు

ఆంధ్రజ్యోతి
"తమసోమా జ్యోతిర్గమయ"

గుడివాడ, కైకలూరు ప్రాంతాలలో అతివృష్టి వల్ల వరి పైరుకు పెద్ద దెబ్బ

ఎకరాకు అయిదు బస్తాలవరకు నష్టం వాటిల్లగలదని రైతుల ఆందోళన

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

గుడివాడ, అక్టోబర్ 26—కృష్ణా జిల్లాలో ముఖ్యంగా గుడివాడ, కైకలూరు తాలూకాలో కడచిన ఇరవై రోజులుగా కురుస్తున్న అధికవర్షాలవల్ల వరి పైరుకు విపరీతంగా నష్టం కలిగినట్టు రైతులు ఆందోళన చెందుతున్నారు. వరిచేలు చాలా భాగం పడిపోయాయి. పాలు పోసుకొంటున్న తరుణంలో అధిక వర్షాలవల్ల నుండి రాలిపోయి పంటకు పెద్ద నష్టంకలిగింది.

ప్రతి ఎకరాకు అతివృష్టివల్ల కనీసం అయిదు బస్తాల నష్టం ఇప్పటికే సంభవించి వుంటుందని రైతులు భయాందోళన చెందుతున్నారు. ఉప్పులూరు నుంచి ఈ సంవత్సరంలో రైతులు ఇబ్బందులకు లోనైనారు.

మొదటలో సకాలంలో వర్షాలు లేకపోవడంవల్ల నాట్లు సరిగా పడలేదు. నాట్లు పడిన చేలకు కూడా తరుణంలో ఎరువులు అందకపోవడం వల్ల మరికొంత నష్టం కలిగింది.

ఈ పరిస్థితుల దృష్ట్యా పంట దిగుబడి మూడవ వంతు తగ్గవచ్చునని రైతాంగం కలవరం చెందుతున్నది. అధిక వర్షాలవల్ల హైబ్రిడ్ రకాల వరిపైర్లు మొలకెత్తిపోవచ్చునని భావిస్తున్నారు.

కృష్ణా జిల్లాలో మొత్తం మీద వరి పైరుకు కలిగిన నష్టం కొన్ని కోట్ల రూపాయలవరకు వుండవచ్చునని అభిప్రాయపడుతున్నారు.

వర్షాలు కురుస్తున్నా, నీటి అవసరం లేకపోయినా సకాలంలో అధికారులు కాల్వలను కట్టివేయడానికి చర్యలను తీసుకొనక పోవడంవల్ల కూడా వరిచేలకు ముంక కూడా తగిలి పంట నష్టమైనట్టు అభిప్రాయపడుతున్నారు. ఇదే విధంగా అనేక సంవత్సరాలుగా అధికారుల నిర్లక్ష్య వైఖరివల్ల అధికాహారోత్పత్తి కృషికి తీవ్ర విఘాతం కల్గుతూ వచ్చుతున్నదని విమర్శిస్తున్నారు. వరి పైర్లకు ప్రకృతి వైపరీత్యాలవల్ల కలిగే నష్టం కొంత అయితే, అధికారుల అలక్ష్య వైఖరి వల్ల హెచ్చు నష్టం వాటిల్లుతున్నదని ప్రజలు అభిప్రాయపడుతున్నారు.

ఈ కష్ట సమయంలో ప్రభుత్వం వెంటనే మేలుకొని రైతులకు అన్నివిధాల సహాయాన్ని అందించకపోతే దాన్యాసాగు నిరుపయోగం కాగలదని అభిప్రాయపడుతున్నారు. రైతులకు ఇతోధిక సహాయం చేయాలని, విత్తనాలు పూర్తిగా సన్నగ్రయ చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

కైకలూరు తాలూకా రైతు ప్రముఖుడు శ్రీ అట్లూరి గోపాలరావు నేడు "ఆంధ్రజ్యోతి" విలేకరితో టెలిఫోన్‌లో మాట్లాడుతూ ఆ ప్రాంతంలో అతివృష్టివల్ల కలిగిన విపరీత నష్టాన్ని తెలియజేశారు. మురుగు నీరు తగ్గడానికి సత్వర చర్యలు తీసికొనాలని ఆయన అధికారుల నుకోరారు.

నేడే కర్ణాటకలో కొత్త మంత్రుల ప్రమాణస్వీకారం

బాంగ్లీ, అక్టోబర్ 27— కర్ణాటకలో కొత్తగా మంత్రివర్గంలో చేర్చుకునేవారి పేర్లను రేపు ప్రకటించనున్నట్టు ముఖ్యమంత్రి శ్రీ దేవరాజ్ అర్స్ నిన్నరాత్రి ఇక్కడ తెలియజేశారు. ఈరోజు మంత్రుల ప్రమాణస్వీకారం అ తర్వాత వెంటనే జరగగలదని ఆయన చెప్పారు.

ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ కె. హెచ్. పాటిల్‌తో 90 నిమిషాల సేపు చర్చలు జరిపిన తర్వాత శ్రీ అర్స్ ఈ విషయాన్ని పత్రికా విలేకరులకు తెలియజేశారు.

కర్ణాటక రాష్ట్రంలోని అన్ని జిల్లాలకు ప్రాతినిధ్యం వుండేవిధంగా మంత్రివర్గాన్ని పునర్నిర్మించదలచినట్టు ఆయన ప్రకటించారు.

పార్టీలోని అన్ని వర్గాలకు మంత్రి వర్గంలో స్థానం కల్పించనున్నారా అని ప్రశ్నించగా తమలో ముఠాలు లేవని, తనకు సంబంధించినంతవరకు తాము అందరం ఒకటేనని శ్రీ అర్స్ జవాబు చెప్పారు.

కొత్తగా ఏడుగురు లేదా ఎనిమిదుగురు మంత్రులు నియామకం జరగగలదని పరిశీలకులు భావిస్తున్నారు. ఇప్పటి మంత్రులలో ఎవరినీ మినహాయించే తలంపు లేదని ముఖ్యమంత్రి శ్రీ అర్స్ అన్నారు.

కలుషితమౌతున్న విద్యార్థిరాజకీయాలు

ఉస్మానియా విశ్వవిద్యాలయం ఆందోళనలో ఇటీవల కత్తిపోట్లు సంభవించడం సంబంధంలో ఏర్పడిన ఉద్రిక్తత క్రమంగా సడలి, కాపలా పోలీసు దళాల సంఖ్యపలచబడింది. ఉద్రిక్తత సడలడానికి దసరా సెలవులు కూడా దోహదం చేశాయి.

విద్యార్థులు కక్షలతో పోట్లాడుకొనడం ఒకరినొకరు హత్యచేసుకునే ప్రయత్నం చేయడం ఇకముందు మానగలరని మాత్రం విశ్వవిద్యాలయ వాతావరణం అవగాహన చేసుకున్నవారెవరూ భావించడం లేదు. పైగా, రానున్న కాలంలో హింసాకాండ చెప్పుపెరిగే అవకాశాలు వున్నాయి.

క్రమశిక్షణా రాహిత్యం, విశ్వవిద్యాలయ అసమర్థపు పరిపాలనేకాక, ప్రభుత్వ విధానాలే విద్యార్థులలో అశాంతికి ఎక్కువ దోహదమైనవని నిస్సందేహంగా చెప్పవచ్చు.

విద్యార్థులపై మితవాద కమ్యూనిస్టు పార్టీ, కాంగ్రెసు ప్రభావం నామమాత్రంగా వుండగా, అధిక సంఖ్యాకులు జనసంఘం, తీవ్రవాదుల చెప్పుచేతలలో వుండి, వారి సిద్ధాంతాలను పూర్తిగా అధ్యయనంచేయక, తీవ్రవాదులు చెప్పినదల్లా తలకెక్కించుకొని, వారి సంఘాలలో సంప్రతింపులతో నిర్వహించబడుతున్నవే.

అక్రమ రవాణా, దొంగ నిల్వలు, ధరల పెరుగుదల, బ్లాక్ మార్కెట్టు, నానాటికి పెరిగిపోతున్న నిరుద్యోగం, చేతికి పెరిగిపోతున్న పనీ, ఋణ భార మొదలైన అంశాలపై ఎప్పటికప్పుడు విద్యార్థులకు ఎంతో సమాచారాన్ని గుప్పిస్తూ, విద్యా విధానం మారితే ఈ అనర్థాలు కొన్ని తొలగిపోగలవని తీవ్రవాదుల సంఘాలు ప్రచారం చేస్తున్నాయి.

ఈ ప్రచారంలో విద్యార్థుల సానుభూతి పొందిన అనంతరం సమాజం మారనిదే విద్యావిధానం మారదు. ప్రభుత్వం మారనిదే విద్యావ్యవస్థలో మార్పు రాదు అనే తీవ్రవాదుల సంఘాలు ప్రచారం చేస్తున్నాయి.

ఈ ప్రచారం వల్ల విద్యార్థులు సానుభూతి పొందిన అనంతరం సమాజం మారనిదే విద్యావిధానం మారదు. ప్రభుత్వం మారనిదే విద్యావ్యవస్థలో మార్పు రాదు అనే తీవ్రవాదుల సంఘాలు ప్రచారం చేస్తున్నాయి.

రక్తపాత విప్లవాలలోనే విద్యాసంపన్నులు, ఈ దేశంలో ప్రతిదీ చెయ్యగానే చూచే తీవ్రవాదులు ఇటీవల బాగా బలం పుంజుకున్నారు.

ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం నుంచి ఈ మధ్య చీలిపోయి కొందరు స్థాపించిన తీవ్రవాద విద్యార్థి సంఘం, కక్షలు, ఇతర సాంఘిక దురాచారాలు ప్రతిఘటించేందుకు ఇటీవల కొందరు విద్యార్థులు స్థాపించిన ప్రగతిశీల మహిళా సంఘం తీవ్రవాదుల ప్రోత్సాహంతో నెలకొని, వారి సంఘాల సంప్రతింపులతో నిర్వహించబడుతున్నవే.

రాజధాని లేఖ

అందువల్ల, పెద్దలు, మేధావులు, అధికారంలో వున్నవారే విద్యాలయాలు కలుషితం కావడానికి విద్యార్థులు అనుమార్గానపడడానికి దోహదం చేస్తున్నారు.

రాబోయే కాలంలో దాని వ్యవహారసాలు చాలా తీవ్రంగా వుండబోతున్నవి. ఉస్మానియా విశ్వవిద్యాలయంలోనేకాక, వివిధ పోస్టు గ్రాడ్యుయేట్ కేంద్రాలలోను ఆంధ్ర విశ్వవిద్యాలయంలోను, ఒకవైపు నిస్సలైట్ అనుకూలురు, మరొకవైపు జనసంఘం నానాటికి తన బలాన్ని పెంచుకోవడం ఇందుకు సూచనగా భావించాలి.

— ఆదిరాజు

నవంబరులో ఫోర్డ్, బ్రెజ్నెవ్‌లసమావేశం

మాస్కో, అక్టోబర్ 26— నవంబరు 23, 24 తేదీలలో బ్రెజ్నెవ్, జెరాల్డ్ ఫోర్డ్‌ల సమావేశం వ్లాడివాస్టోక్‌లో జరుగుతుందని టాస్ వార్తా సంస్థ నేడు ప్రకటించింది.

ఆ సమావేశంలో వాయువులు అమెరికా రష్యాలకు ప్రయోజనం చేకూర్చే పలు అంశాలపై చర్చలు జరుపుతారని కూడా టాస్ పేర్కొన్నది

ఇదే విధమైన ప్రకటన వైట్ హౌస్ నుంచి కూడా వెలువడింది

పెరేచర్లలో 'పెరల్ డిస్టిలరీ' సంస్థ

మంత్రి శ్రీ పురుషోత్తమరెడ్డిచే ప్రారంభం

(ఆంధ్రజ్యోతి విలేకరి)

గుంటూరు, అక్టోబర్ 26— స్వప్రయోజనాలను సాధించుకొనడానికి కొందరు కల్లు సారాయి మొదలైన మద్యాలలో కల్తీ కలుపుతున్నారని దానివల్ల ప్రజల ప్రాణాలకు ముప్పు వాటిల్లుతున్నదని, ఈ విధంగా కల్తీ నేరాలకు పాల్పడేవారిని ఉపేక్షించడం వుండదు అని వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని రాష్ట్ర అబ్కారీ శాఖ మంత్రి శ్రీ వి. పురుషోత్తం రెడ్డి నిన్న ఇక్కడికి సమీపాన వున్న పేరేచర్లలో పెరల్ డిస్టిలరీ సంస్థను ప్రారంభిస్తూ వ్యక్తపరచారు.

పెరల్ డిస్టిలరీ సంస్థ ప్రారంభోత్సవానికి శాసనసభ్యులు నల్గురు శ్రీ వెనిగళ్ళ సత్యనారాయణరావు అధ్యక్షతవహించారు.

ఆ సంస్థ మేనేజింగ్ డైరెక్టరు శ్రీ ఎం. ఆర్. కృష్ణారెడ్డి అతిథులకు స్వాగతం పలికారు. పెరల్ డిస్టిలరీ సంస్థ లక్ష్యాలు, కార్యాల గురించి వివరిస్తూ వండ్లి ప్రసాద్ మద్యాలను తయారు చేయడమే దీని ధ్యేయమని అన్నారు.

రాష్ట్ర మంత్రి డి. మునుస్వామి డిస్టిలరీ సంస్థ పోల్లింగ్ విభాగాన్ని ప్రారంభిస్తూ ఇక్కడ తయారయ్యే మద్యాలు విదేశీ మారకద్రవ్యార్జనకు దోహదం చేసేవిగా వుండాలని అన్నారు.

సభలో గుంటూరుజిల్లా పరిషత్ చైర్మన్ శ్రీ కాను వెంగళరెడ్డి పార్లమెంటు సభ్యులు శ్రీమద్దినేని దర్శనంకోడాడూట్లాడారు. శ్రీ ఆర్. అచ్చిరెడ్డి గుంటూరు జిల్లా అబ్కారీ కంట్రాక్టర్ల తరపున అబ్కారీశాఖ మంత్రి శ్రీ పురుషోత్తమరెడ్డికి ఒకపెద్ద పుష్పగుచ్ఛం సమర్పించారు. శ్రీ పురుషోత్తమరెడ్డి వందనసమర్పణ చేశారు

ఈ కార్యక్రమానికి ముందు మంత్రులు గుంటూరు (నార్త్) లయన్స్‌క్లబ్ సమావేశంలో ప్రసంగించారు.

ఇండో-అమెరికన్ వాణిజ్యాభివృద్ధి

సంయుక్త ఉపసంఘం ఏర్పడగలదని వెల్లడి

కలకత్తా, అక్టోబరు 26— భారత-అమెరికాల మధ్య వాణిజ్యం అధికమవుతున్నదని, వాణిజ్యం, వ్యాపారం అభివృద్ధికి సంయుక్త ఉపసంఘం నెలకొల్పవలసిన ప్రతిపాదన త్వరలో జరిగినట్టు కూడా వాణిజ్య శాఖ మంత్రి శ్రీ డి. పి. భట్టాచార్యా నేడిక్కడ అన్నారు.

ఉప సంఘంలో మంత్రుల స్థాయిలో ప్రతినిధులు వుండగలరని, రెండు దేశాల సంయుక్త సంఘం మాదిరిగానే వుండగలదని, కిసింజర్ పర్యటన సందర్భంగా ఉప సంఘం ఏర్పడగలదని అన్నారు.

మూడు రోజులపాటు ప్రధాని కాశ్మీర్ పర్యటన

శ్రీనగర్, అక్టోబర్ 27— కాశ్మీర్‌లో మూడు రోజులపాటు ఏర్పాటన జరిపే నిమిత్తం ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరా గాంధి 29 వ తేదీన ఇక్కడకు వస్తున్నారు. మరుసటిరోజు ఆమె బొద్దులు అధిక సంఖ్యాకులుగా వున్న లడఖ్ ప్రాంతం సందర్శిస్తారు.

బీహార్ నాయకత్వం మార్పుకు వైముఖ్యం

శ్రీ జయప్రకాశ్ నారాయణ్ ఉద్యమాన్ని సర్వశక్తులతో ప్రతిఘటించడానికి సన్నాహాలు

న్యూఢిల్లీ, అక్టోబరు 27 — బీహార్ నాయకత్వంలో మార్పుకు కాంగ్రెసు అధిష్ఠాన వర్గం విముఖంగా వున్నది. అంతేకాక, రాష్ట్ర శాసనసభ రద్దుకు శ్రీ జయప్రకాశ్ నారాయణ్ ప్రారంభించిన ఉద్యమాన్ని ఎదుర్కొనేందుకు పార్టీ సర్వశక్తులు కేంద్రీకరించాలని కూడా నిశ్చయించింది.

బీహార్‌లోని తగాదాలు విడనాడి, నవంబరు నాలుగున శ్రీ జయప్రకాశ్ నారాయణ్ జరప తలపెట్టిన ప్రదర్శనను ఓడించనట్టయితే, మొత్తం ప్రజాస్వామ్య వ్యవస్థకు ముప్పు రాగలదని, ఇతర రాష్ట్రాలపై దాని ప్రభావం పుంజుకగలదని సీనియర్ పార్టీ నాయకులు రాష్ట్రంలో వివిధ గ్రూపులవారికి ఇప్పటికే స్పష్టంగా చెప్పారు. లేవు పాట్నా వెడుతున్న కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ దేవకాంత బరువా ఎడముఖం పెడముఖంగా వున్న వర్గాలను ఏకం చేయడానికి ప్రయత్నిస్తారు. గవర్నర్ మంత్రివర్గాన్ని పునర్నిర్మాణం చేసి, మంత్రివర్గం, కాంగ్రెసు పార్టీ నాయకత్వం మధ్య సన్నిహిత సహకారం సాధించే మార్గాలను ఆయన పరిశీలిస్తారు.

ఇక ప్రభుత్వ స్థాయిలో, నవంబరు నాలుగవ తేదీన ఎట్టి దౌర్జన్య సంఘటన జరగకుండా, అతి తీవ్రమైన చర్యలు తీసుకుంటారు.

ఇలావుండగా, ప్రధానితో చర్చలకు తాము సిద్ధమేనన్న శ్రీ జయప్రకాశ్ నారాయణ్ ప్రకటనను ఇక్కడ ఎట్టి కదలిక కనిపించలేదు. అట్టి చర్చలు జరిగే అవకాశాలు కూడా కనిపించడంలేదు.

శ్రీ జయప్రకాశ్ విజ్ఞప్తి

జైపూర్, అక్టోబరు 27—మధ్యవర్తిత్వం ప్రవేశపెట్టి, అవినీతి, అధిక రుసుము, విరుద్ధోగ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కోరుతూ ప్రజా ఉద్యమం జరపాలని రాజస్థాన్‌లోని సర్వోదయ, సమగ్ర సేవాసంఘ కార్యకర్తలకు శ్రీ జయప్రకాశ్ నారాయణ్ నిన్న ఇక్కడ విజ్ఞప్తిచేశారు.

పదవిలో వున్న రాజకీయనాయకులు అప్రమత్తంగా వుండే విధంగా విద్యార్థులు, యువకులు ఒక శక్తిగా పనిచేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

బీహార్ నుంచి నలుగురు సర్వోదయ నాయకులను బహిష్కరించడాన్ని ఆయన ఖండించారు.

రాష్ట్రంలో ఫక్రుద్దీన్ పర్యటన

నవంబరు 19, 20, 21 తేదీలలో

హైదరాబాద్, అక్టోబరు 26— రాష్ట్రపతి ఫక్రుద్దీన్ అలీ అహ్మద్ వచ్చే నెల 19వ తేదీ నుంచి రాష్ట్రంలో మూడు రోజుల పాటు పర్యటిస్తారని నేడిక్కడ తెలిసింది.

నవంబరు 19 న ప్రధాని జన్మదినోత్సవం సందర్భంగా అయిన జూబిలీహాల్‌లో ఆమె చిత్రాన్ని ఆవిష్కరిస్తారు.

నవంబరు 20 న రాజమండ్రిపద్ద గోదావరి నదిపై ప్రకాశం బ్యారేజికి ప్రారంభోత్సవం చేస్తారు.

21 న ఆయన నాగార్జునసాగర్ సందర్శిస్తారు.

"ఆరబ్‌ల శ్రేయస్సు దృష్ట్యా విభేదాలను విస్మరించండి"

జోర్డాన్ రాజుకు, యాసిర్ అరాఫత్‌లకు మొరాకో రాజు హసన్ విజ్ఞప్తి

రాబాట్, అక్టోబరు27— అరబ్ రాజ్యాల సమైక్యతను కాపాడడానికి విభేదాలను విస్మరించవలసిందిగా జోర్డాన్ ప్రభుత్వానికి, పాలస్తీనా కమాండోలకు మొరాకో రాజు హసన్ విజ్ఞప్తిచేశారు.

అరబ్‌రాజ్యాల ఏడవ శిఖరాగ్ర సభకు విన్న ప్రారంభోత్సవం చేస్తూ ఇజ్రాయెల్‌తో గల వివాదంలో తమ లక్ష్యసాధనకు తగు చర్య గైకొనాలని ఆయన చేశారు.

పశ్చిమాసియా యుద్ధం జరిగినప్పటి నుంచి ఈ మహాసభలు జరుగుతున్నప్పటికీ ప్రధానమైన సమస్యపై అరబ్‌లు కొత్త విధానాలను అవలంబించవలసిన సమయం ఆసన్నమైనదని ఆయన ఉద్ఘాటించారు.

తమ విభేదాలను అధిగమించి ఇతర అరబ్ నాయకులతో సహకరించవలసిందిగా జోర్డాన్‌రాజును, పాలస్తీనా కమాండో నాయకుడు యాసర్‌అరాఫత్‌ను మొరాకో రాజు కోరారు.

అరబ్ ప్రజల దృఢ సంకల్పానికి ఆ నాయకులిరువురూ ప్రాతినిధ్యం వహిస్తున్నారని, వారు తమ వ్యక్తిగత సమస్యలను, అవరోధాలను అధిగమించగలరన్న ఆశాభావాన్ని ఆయన వ్యక్తపరిచారు.

అరబ్ విదేశాంగ మంత్రులు జోర్డాన్ ప్రతినిధివర్గం అభ్యంతరాలను త్రోసిపుచ్చి పాలస్తీనా విమోచనసంస్థకు ఓటింగ్‌హక్కు ఇచ్చారు.

పశ్చిమాసియా సంక్షోభానికి పాక్షికమైన లేదా ఏకపక్ష పరిష్కారాలను కనుగొనవలదని మొరాకో రాజు హసన్ హెచ్చరించారు.

"పాలస్తీనా సమస్య అరబ్‌లందరి సమస్య" అని ఆయన చెబుతూ అరబ్ రాజ్యాల మధ్య విభేదాలు పోరాట విరమణకు దారితీయరాదన్న అభిప్రాయం ఇజ్రాయెల్‌కు కలగకుండాచేయాలని ఆయన అన్నారు.

అరబ్ శిఖరాగ్ర సభ బహిరంగ సమావేశం 90 నిమిషాలు జరిగిన తర్వాత అరబ్ రాజ్యాల అధినేతలు రహస్య చర్చలు ప్రారంభించారు.

జోర్డాన్, పాలస్తీనా విమోచన సంస్థ నాయకులు అరాఫత్‌ల మధ్య వివాదానికి ఆమోదయోగ్యమైన పరిష్కారం కనుగొనడానికి మధ్యవర్తిత్వం నెరపవలసిందిగా మొరాకో రాజు హసన్‌ను కోరినట్టు శిఖరాగ్రసభ వర్గాలవారు చెప్పారు.

సౌదీఅరేబియా రాజు ఫైజల్, ఈజిప్టు ప్రెసిడెంట్ అన్వార్‌సాదత్, సిరియా ప్రెసిడెంట్ హఫీజ్ అల్ అసాద్, అల్జీరియా ప్రెసిడెంట్ బౌమెడియన్‌లు ఈ సూచనచేసినట్టు ఆ వర్గాలవారు చెప్పారు.

అరబ్‌రాజ్యాల శిఖరాగ్రసభ జరుపుతున్నందుకు ఆ రాజ్యాలను అభినందిస్తూ చైనా ప్రధాని చౌ ఎన్-లై ఒక సందేశం పంపారు.

మాస్కోలో కిసింజర్ చర్చలు

(1 వ పేజీ తరువాయి)

అభిప్రాయభేదాలను తగ్గించుకొనడానికి కొంత కృషి జరిగినదని, త్వరలో జరగనున్న ఫోర్డ్-బ్రెజ్నెవ్ శిఖరాగ్ర సమావేశంలో ఒప్పందం కుదరవచ్చునని అనుకుంటున్నారు

కిసింజర్—బ్రెజ్నెవ్ చర్చలు సమాప్తి

అమెరికా విదేశాంగ మంత్రి డాక్టర్ కిసింజర్ సోవియట్ కమ్యూనిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి బ్రెజ్నెవ్‌ల మధ్య మూడు రోజులుగా జరిగిన చర్చలు గత రాత్రి ఎడున్నర గంటల సమావేశంలో ముగిశాయి విదేశ అణ్వాయుధాల పరిమితి సమస్య గురించి చర్చించారు.

బ్రెజ్నెవ్-ఫోర్డ్ సమావేశం: యాండర్సన్ వివరణ

నవంబర్ 23 24 తేదీలలో ఫోర్డ్, బ్రెజ్నెవ్‌ల సమావేశం జరుగుతుందని, అయితే ఈ చర్చలవల్ల ఏదో ఆకస్మిక ఫలితాలు సమకూరగలవని ఆశించడం తగదని అమెరికా ప్రతినిధి రాబర్ట్ యాండర్సన్ చెప్పారు.

తగు సంబంధాలు నెలకొల్పుకొనడానికే ఈ సమావేశం జరుగుతున్నదని, వచ్చే ఏడాది అమెరికాలో సమావేశమై చిత్తశుద్ధితో చర్చలు జరపగలరని ఆయన అన్నారు

జోర్డ్ పీకింగ్ కూడా చెబుతారా? అని ప్రశ్నించగా, ఆ విషయం తనకు తెలియదని యాండర్సన్ బదులుచెప్పారు.

నేడు బీహార్ బంద్

పాట్నా, అక్టోబరు 26— కడచిన రెండు రోజులలో బిహార్‌లో దినదినం ఎక్కువగ సంఘర్షణలో ప్రత్యర్థివర్గాల మధ్య జరిగిన అల్లర్లను అదుపు చేయడానికి పోలీసులు బాష్పవాయువు జరపగా నల్గురు మరణించినట్టు, పెక్కుమంది గాయపడినట్టు నేడిక్కడకు అందిన సమాచారంవల్ల తెలుస్తున్నది.

నీటిమార్కెట్ జిల్లా పుపిలో అల్లర్లకు దిగిన మూకలను చెదరగొట్టడానికి పోలీసులు కాల్పులు జరపగా ఇద్దరు మరణించారు

విజయవాడలో "కల్పన" షో రూం

శ్రీ బి. వి. కుటుంబరావు ప్రారంభోత్సవం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

విజయవాడ, అక్టోబరు 26— స్థానిక గవర్నర్ పేటలోని కల్పన షో రూంను ప్రముఖ న్యాయవాది శ్రీ బొప్పన కుటుంబరావు ప్రారంభోత్సవం నిన్న జరిపారు.

దేశంలో వివిధ బట్టల మిల్లులు ఉత్పత్తి చేసే అధునాతన వస్త్రాలను షోరూం నిన్నటి నుంచి విక్రయం ప్రారంభించింది.

లాభిత కల్పన షోరూం అధిపతి శ్రీ బి. నారాయణమూర్తి ముఖ్యఅతిథులకు స్వాగతం చెప్పి షోరూం వివరాలను వివరించారు

శ్రీ బి. నిరంజనరావు వందన సమర్పణ చేశారు.

హైదరాబాద్, అక్టోబరు 27—విద్యార్థులలో జాతీయ భావాలను నెలకొల్పడానికి కృషిచేసే లక్ష్యంతో జాతీయ యువజన విద్యార్థి సంఘం ఇక్కడి ఏర్పరిచింది. శ్రీ ఎమ్. శ్రీధరరెడ్డి చైర్మన్‌గా ఎన్నికైనారు.

కిసింజర్ విధానంపట్ల సోవియెట్ తీవ్ర విమర్శ

మాస్కో, అక్టోబరు 26— పశ్చిమాసియాలో అమెరికా విదేశాంగశాఖ మంత్రి కిసింజర్ అనుసరించదల్చిన విధానాలను సోవియెట్ అధికార వార్తా సంస్థ తీవ్రంగా విమర్శించింది.

సోవియెట్-అమెరికన్ నాయకుల మధ్య ఉన్నత స్థాయిలో చర్చలు జరుగుతున్న సమయంలో ఇలా విమర్శ జరగడం అసాధారణమని భావిస్తున్నారు

సోవియెట్ పత్రిక న్యూ టైమ్స్‌లో వెలువడిన రాజకీయ వ్యాసాలలో ఈ విమర్శ వ్రాసింది. పశ్చిమ ఆసియా పట్ల సోవియెట్ విధానం గురించి ఆ పత్రిక వ్రాస్తూ అలా విమర్శించింది

ఇంతకుపూర్వం ప్రచురించబడిన వ్యాసంలో విమర్శలేదు.

గంటూరులో స్వయం ఉపాధి కల్పన పథకం

లారీల అందజేత

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

గుంటూరు, అక్టోబరు 26 — స్థానిక శ్రీనివాస మోటార్ రవాణా కార్మికుల సహకార సొసైటీ సభ్యులకు, డివిజనల్ సహకారశాఖ అధికారి శ్రీ పి. బాబయ్య స్వయం ఉపాధిపథకం కింద నిన్న సాయంత్రం 3.75.000 రూపాయలు ఖరీదుచేసే మూడు లారీలను అందజేశారు.

లారీల కొనుగోలుకు అయిన ఖర్చులు 75 శాతం సెంట్రల్ బ్యాంకు ఆఫ్ ఇండియా ఋణంగా మంజూరు చేసింది 10 శాతం ఖర్చు రాష్ట్ర ప్రభుత్వం భరించగా, 15 శాతం మేరకు ధనాన్ని కార్మికులే సమకూర్చుకొన్నారు

సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా డివిజనల్ మేనేజరు శ్రీ ఎ. ఎస్. రామచంద్ర మాట్లాడుతూ జిల్లాలో ఇప్పటివరకు 5.58 000 రూపాయలు లారీల కొనుగోలుకు ఋణంగా అందుచేసినట్టు తెలియజేశారు.

సెంట్రల్ బ్యాంక్ గుంటూరు శాఖ మేనేజరు శ్రీ కె. కృష్ణమూర్తి సభకు అధ్యక్షత వహించారు. శాసనసభ్యులు శ్రీ వేమూలపల్లి శ్రీకృష్ణ కూడా ప్రసంగించారు

సొసైటీ కార్యదర్శి శ్రీ కె. వెంకటేశ్వర్లు వందన సమర్పణ చేశారు

ఉపఖండంలో ఉద్రిక్తత తొలగింపుకు కృషి

రష్యా పర్యటన అనంతరం పాక్ ప్రధాని భుట్టో హామీ

మాస్కో, అక్టోబరు 26— భారత ఉపఖండంలో ఉద్రిక్తతను పూర్తిగా తొలగించి, ఇండియా, పాకిస్తాన్, బంగ్లాదేశ్ ప్రజల మధ్య శాంతి సామరస్యాలుసాధించడానికి పాకిస్తాన్ కృషి చేయగలదని జె. ఎ. భుట్టో నేడిక్కడ ఉద్ఘాటించారు.

రష్యాలో రెండు రోజుల పర్యటన అనంతరం ఆయన టెహరాన్ వెడుతూ పత్రికల వారితో మాట్లాడారని టాస్ వార్తా సంస్థ తెలిపింది.

బ్రెజ్నెవ్ కోసిగిన్, ఇతర సోవియెట్ నాయకులతో తాను జరిపిన చర్చలు ఉభయ దేశాలు మధ్య అవగాహనను పెంపొందించడానికి తోడ్పడినవి అయినవి అన్నారు.

విమానాశ్రయంలో ఆయనకు కోసిగిన్ వీడ్కోలు చెప్పారు

బీహార్ లో పోలీసు కాల్పులు

నల్గురి దుర్మరణం

పాట్నా, అక్టోబరు 26—కడచిన రెండు రోజులలో బిహార్‌లో దినదినం ఎక్కువగ సంఘర్షణలో ప్రత్యర్థివర్గాల మధ్య జరిగిన అల్లర్లను అదుపు చేయడానికి పోలీసులు బాష్పవాయువు జరపగా నల్గురు మరణించినట్టు, పెక్కుమంది గాయపడినట్టు నేడిక్కడకు అందిన సమాచారంవల్ల తెలుస్తున్నది.

నీటిమార్కెట్ జిల్లా పుపిలో అల్లర్లకు దిగిన మూకలను చెదరగొట్టడానికి పోలీసులు కాల్పులు జరపగా ఇద్దరు మరణించారు

రాష్ట్రంలో 531 పరిశ్రమలకు ఉక్కు, ఇనుము కోటాల రద్దు

హైదరాబాదు, అక్టోబరు 26— కేంద్ర వనరులనుంచి లభించిన ఉక్కు, ఇనుము దుర్వినియోగపరచినందుకు సంవత్సరంలోగా ఆంధ్రప్రదేశ్‌లో 531 పరిశ్రమల లైసెన్సులు పరిశ్రమ డైరెక్టరు రద్దుచేసినట్టు ఉక్కు, ఇనుము ప్రాంతీయ కంట్రోలర్ శ్రీ ఎం. గోపాలకృష్ణ నేడిక్కడ చెప్పారు.

ఇదిగాక మరి ఆ రెండు రాష్ట్రాలలోను మరి 112 యూనిట్లకు ఉక్కు సరఫరా నిలిపివేసినట్టు ఆయన తెలిపారు.

ఉక్కు సరఫరా రద్దయిన యూనిట్లలో నాలుగు పాంశేతరాభివృద్ధి డైరెక్టరు జనరల్ అదుపులో నడుస్తున్న మధ్య తరగతి పరిశ్రమలు.

ప్రస్తుతం మన రాష్ట్రంలో 2.200 మధ్య ప్రదేశ్‌లో 2000 యూనిట్లు కంట్రోల్ ద్వారా ఉక్కు, ఇనుము పొందుతున్నాయి.

తగరం దుర్వినియోగం

రాష్ట్రంలో రెండు తగరం క్యాన్‌లు తయారుచేసే కర్మాగారాలు 180 టన్నుల తగరం దుర్వినియోగం చేసినట్టు స్టీల్ కంట్రోల్ అధికారులు కనుగొన్నారు వీటి విలువ 30 లక్షల రూపాయలు.

అప్పటినుంచి వీటికి తగరం సరఫరా నిలిపివేసినట్టు శ్రీ గోపాలకృష్ణ చెప్పారు. ఈ రెండింటిలో ఒకటి గుంటూరులోవుంది.

ఎం.బి.బి.ఎస్. ప్రవేశ పరీక్ష దరఖాస్తులు

పంపే గడువు పొడిగించే అవకాశం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, అక్టోబర్ 27— ఎం. బి. బి. ఎస్. ప్రవేశ పరీక్షకు హాజరు కాగోరు అభ్యర్థులను పంపే గడువును రాష్ట్ర ప్రభుత్వం పొడిగించే అవకాశం వుంది.

ఈ మేరకు ముఖ్యమంత్రిని కలుసుకొన్న ప్రతినిధివర్గానికి సూచనప్రాయంగా తెలియచేశారని అంటున్నారు. ఈ ప్రతినిధివర్గంలో చెకోస్లేటుస్ శ్రీ శిఖం కరరావు పెంకట రత్నం, శ్రీ జూపూడి యజ్ఞనారాయణ కూడా వున్నారు.

గుంటూరు మెడికల్ అసోసియేషన్ తరపున వారు ముఖ్యమంత్రిని కలుసుకొన్నారు. దరఖాస్తులు పంపడానికి విద్యార్థులకు వ్యవధి గడువు ఇవ్వడంతో వారు ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని ముఖ్యమంత్రికి వివరించ

మిర్యాలగూడెం-ఖమ్మం రోడ్డులో వంతెనల దుస్థితి

పైనంపల్లి ఏటి ప్రవాహంలోకి బస్సు, లారీ జారిపోయిన వైనం

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

గోకినేపల్లి, అక్టోబరు 27— ఖమ్మం జిల్లా పైనంపల్లి ఏటిలోకి మొన్న ఆర్. టి.సి బస్సు దొర్లిపోయింది. బస్సులోవున్న సుమారు పందమంది ప్రయాణీకులు ప్రాణాలను అరచేత పెట్టుకున్నారు.

మిర్యాలగూడెం—ఖమ్మం రోడ్డులో ఈ ఏటి నీటి వంతెనమీద అనుగుడుపైగా ప్రవహిస్తున్నది.

ప్రమాద వళాత్తు బస్సు ఒక గుంటలో కూలిపోయినది. డ్రైవరు చేసిన ప్రయత్నం విఫలమై పోయింది.

ఏటి ప్రవాహం క్రమేణా పెరుగుతున్నందున డ్రైవరు తెలివిగా ప్రయాణీకులను బస్సు దింపి సురక్షిత ప్రాంతానికి పంపాడు. ఆ వెంటనే ప్రవాహ వేగానికి బస్సు ఏటిలోనికి దొర్లిపోయినది.

ఖమ్మం నుంచి వచ్చిన మెకానిక్‌లు ఎంతప్రయత్నం చేసిన బస్సు ఒడ్డుకు రాలేదు. స్థానిక రైతులు ట్రాక్టర్లు అందచేసినా బస్సు రాలేదు. అనేకమంది ఆర్. టి. సి. అధికారులు వచ్చి ప్రచేశాన్ని చూసి వెడుతున్నారు.

అదేరోజున విజయవాడ వైపుకు పోగనాడు తినుక వెడుతున్న లారీ ఏటి ప్రవాహ వేగం హెచ్చుదలతో ఏటిలోకి దొర్లి పోయినది.

ఈ రోడ్డు వాహనాల రాకపోకలకు రాష్ట్రంలో రెండవస్థానాన్ని ఆక్రమించినది.

ఇక్కడ వంతెన చాల ఎత్తు తక్కువలో వున్నది. లోఎరి తూములు ఇరుకమేటకు పూడిపోయాయి. ఏ కొద్దిపాటి నీరువచ్చినా ఈ వంతెనమీద రాకపోకలకు అటంకం కలుగుతున్నది.

ఎప్పుడు ఏ ఘోర ప్రమాదం జరుగుతున్నదో అని లారీ డ్రైవరు, బస్సు ప్రయాణీకులు భీతిచెందుతూ వుంటారు.

పాత వంతెన స్థానంలో దాని ఎత్తును పెంచి, ఎక్కువ వాటాలతో కొత్త వంతెనను వెంటనే నిర్మించవలెనని ప్రజలు కోరుతున్నారు.

లెవీ నిర్ణయించడంలో సమష్టి కుటుంబాలు, జాయింట్ కమతాలు

పరిగణనకు నల్లగొండ జిల్లా జనసంఘం సూచన

భువనగిరి, అక్టోబరు 27— నల్లగొండ జిల్లా జనసంఘం కార్యవర్గసభ్యులు ఇటీవల ప్రెసిడెంటు శ్రీ పాశం బంద్రదశేఖర్‌రెడ్డి అధ్యక్షతన సూర్యాపేటలో సమావేశమై ఇటీవల నల్లగొండ జిల్లా కేతేపల్లి దగ్గర జాతీయ రహదారిమీద జరిగిన వ్యాన్ ప్రమాదంలో మరణించిన పాత్రికేయుల కుటుంబాలకు ప్రగాఢమైన సంతాపాన్ని వెలిబుచ్చుతూ తీర్మానించి, మరణించినవారి కుటుంబాల సహాయార్థం నల్లగొండ జిల్లా పౌరసంఘం నిధి సేకరించడాన్ని శ్లాఘించారు.

లెవీని నిర్ణయించడంలో సమష్టి కుటుంబాలను, జాయింట్ కమతాలను దృష్టిలోకి తీసికొనవలెనని ప్రభుత్వానికి విరుగు సూచించారు.

జిల్లాలోని మూడు పట్టణాలలో రానున్న మునిసిపల్ కౌన్సిల్ ఎన్నికలలో అధిక స్థానాలకు పోటీ చేయవలెనని, ఇతర పక్షాలతో స్థానిక సర్దుబాట్లకు అంగీకరిస్తూ కార్యవర్గం మరొక తీర్మానాన్ని ఆమోదించినది.

నిరసన దినంగా ఆంధ్రప్రదేశ్ అవతరణ దినోత్సవం

తెలంగాణా ఎన్ జి.ఓల నిర్ణయం

హైదరాబాదు, అక్టోబరు 27— తెలంగాణా నాన్ గజిటెడ్ ఉద్యోగులు, తెలంగాణాలోని అన్ని జిల్లాలలోను, తాలూకాలలోను, ఇంటర్‌నగరాలలోను ఆంధ్రప్రదేశ్ అవతరణ దినాన్ని నిరసన దినంగా గడపాలని నిర్ణయించింది.

శ్రీ వెంగళరావు ముఖ్యమంత్రి అయిన తరువాత చేసిన వాగ్దానాలేవీ అమలులోకి రాలేదని, తెలంగాణా ఉద్యోగులకు జరుగుతున్న అన్యాయాలపై నిర్వాకులు వినే తీరికే అయనకు చిక్కడంలేదని ఆరోపిస్తూ ప్రధాన కార్యదర్శి శ్రీ వి. స్వామినాథం విస్తృత ప్రకటనలో విమర్శించారు.

ఇటీవల సచివాలయంలో 49 మంది సెక్షన్ ఆఫీసర్లను అసిస్టెంట్ సెక్రటరీలుగా చేసిన ప్రమోషన్లలో కేవలం ముగ్గురే తెలంగాణావారు వున్నారని ఆయన తెలిపారు.

వర్గీకృత ప్రకటనలు

ప్రకటన

తెల్లకుల తాలయ్య, వాలిశెట్టి సోమసుందరము కాలేజి, గుంటూరు

ఇందుమూలమున అభ్యర్థులకు తెలియచేయునది — లోగడ "ఆంధ్రజ్యోతి"లో 29-9-74 వ తేదీ ప్రకటన ననుసరించి వివిధములైన సబ్జెక్టులకు జూనియర్ లెక్చరర్ల పోస్టులకు సకాలములో దరఖాస్తుచేసిన అభ్యర్థులు 1974 వ సం. నవంబరు 3 వ తేదీ ఆదివారము ఉదయము 10—00 గం.ల నుండి గవర్నింగు బాడీవారిచే జరుపు ఇంటర్వ్యూకి స్వంత ఖర్చులతో హాజరుకావలెనని తెలియపరచడమైనది.

జి. వి. కృష్ణారావు,
కార్యదర్శి అండ్ కరస్పాండెంట్.
గుంటూరు. 22-10-1974 | తెల్లకుల తాలయ్య, వాలిశెట్టి సోమసుందరము కాలేజి

ప్రకటన

పశ్చిమ గోదావరి జిల్లా ఏలూరు బస్ మునిసిపల్ ఏలూరు రామచంద్రరావుపేట W.P.E./10 వార్డులోని బలభద్ర రాజారావుగారి భార్య సుభద్రాదేవిగారి తాలూకు వాటాకు, J. S. Nos. 173, 174 నెంబర్లు గల వ గ. 1175 లు స్థలం, అందులో మేడ, యావత్తు కట్టడములపై, కానాల నారాయణమ్మగారి తనవి దాకీ, బంగారు వెంకటరావుగారి నోట బాకీ తీర్మానము రద్దుగాను, విక్రయించుటకు నిశ్చయించుకొనగా, ఏలూరు తాలూకా శ్రీరామపురం కాపురస్తులు, 1. కాపురెడ్డి రాజుయలిశమ్మ, 2. యూ గంగాధరావిగార్లు ఖరీదు చేయుటకు సుముఖత చూపి విక్రయం ఏర్పాట్లు చేసుకొనవున్నారు. గనుక సదరు స్థిరాస్తిపై తదితరులెవరికైనా హక్కు, భాధ్యత సంబంధములు గాని, బాకీలుగాని లున్నచో ఇంతటి నుండి 10 రోజులలోగా నాకు లిఖిత పూర్వకముగా తెలుపవలెను. లేని పక్షాన క్రయం పొంది క్రయ ప్రతిఫలం చెల్లించబడును. క్రయాన్నట్టి గాని క్రయదార్లపై గాని, ఎట్టి బాధ్యత యుండదు.

పి. జి. కుటుంబరావు,
ఏలూరు, దక్షిణపు వీధి.

మంత్రి శ్రీ ఆనంకు గూడూరులో సన్మానం

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

గూడూరు, అక్టోబర్ 27— మైనర్ ఇరిగేషన్ శాఖ మంత్రి శ్రీ ఆనం వెంకటరెడ్డి మంత్రిగా ప్రథమ పర్యాయం ఇటీవల ఇక్కడికు వచ్చినప్పుడు పనమైన స్వాగతం, సన్మానం లభించాయి. అధికారులు, అనధికారులు పరిచయం చేసిన తరువాత, రైతులు, కార్మికులు మంత్రికి మెమొరాండాలు సమర్పించారు.

ధర్మరాజస్వామి దేవాలయం వద్ద మేనేజింగ్ ట్రస్టీ శ్రీ ఎస్. సుబ్బారెడ్డి మంత్రికి పూర్ణ కుంభంతో స్వాగతం చెప్పారు.

కాంగ్రెసు కార్యకర్తల సమావేశం

స్థానిక సరస్వతీటాకీస్ హాలులో కాంగ్రెసు కార్యకర్తల సుద్దేశించి మంత్రి ప్రసంగిస్తూ కార్యకర్తలోను, మధ్యతరగతి ప్రజలలోను దగ్గర సంబంధాలు పెట్టుకోడానికి గట్టిగా కృషిచేసి, అవిధంగా కాంగ్రెసు పార్టీనివటిష్ఠం చేయాలని కోరారు. నెల్లూరు డి. సి. సి అధ్యక్షుడు శ్రీ ఆనం భక్తవత్సల రెడ్డి సభకు అధ్యక్షత వహించారు. సభలో పార్లమెంటు సభ్యుడు శ్రీ ఎస్. జనార్దనరెడ్డి, శ్రీ కె. లక్ష్మీనారాయణరెడ్డి, శ్రీ ఎన్. వెంకటరావు రెడ్డి ప్రసంగించారు.

మంత్రి తదనంతర గూడూరు పట్టణ వినియోగదారుల సహకార స్టోర్సుకు ప్రారంభోత్సవం చేశారు. ఎనిమిదివేల రూపాయల వాటా ధనంలో 213 మంది సభ్యులతో ఈ స్టోర్సు ఏర్పాటు చేశారు.

స్టోర్సు అధ్యక్షుడు శ్రీ వల్లపరెడ్డి సుబ్బారామరెడ్డి స్వాగతం చెప్పారు. స్టోర్సు ఏర్పాటుకు 50 వేల రూపాయలు వాటాధనం కింద, ఒక లక్ష రూపాయలు నిర్వహణ పెట్టుబడికింద మంజూరుచేయవలసిందని ఆయన విజ్ఞప్తిచేశారు. ఈ విషయంలో సహాయం చేస్తానని మంత్రి వాగ్దానం చేశారు. అంతకుముందు మంత్రి ఎస్. కె. ఆర్. ప్రభుత్వ కళాశాలను సందర్శించారు.

వాకాడు విద్యాసంస్థల సందర్శన

మంత్రి శ్రీ ఆనం వెంకటరెడ్డి వాకాడు వచ్చినప్పుడు వివిధ విద్యాసంస్థల వ్యవస్థాపకులు శ్రీ నేదురుపల్లి బాలకృష్ణారెడ్డి మంత్రికి ఘనస్వాగతం చెప్పారు. ముఖ్య వీధులలో మంత్రిని ఊరేగించారు. ఆరోజు రాత్రి జరిగిన బహిరంగసభలో వార్డు మెంబరు సభ్యుడు శ్రీ ఎస్. జనార్దనరెడ్డి స్వాగతం చెబుతూ, మంత్రి గుణగణాలను ప్రస్తుతించారు.

వివిధ గ్రామాల తరపున శ్రీ నేదురుమల్లి పద్మనాభరెడ్డి మంత్రికి మెమొరాండాలు సమర్పించారు.

సభలో శ్రీయుతులు ఎం. జానాదాస్, పి. చెంచురామయ్య, బం. శ్రీహరినాయుడు (ఎం. ఎల్. ఎ.)లు, పోలకూరు సమితి అధ్యక్షుడు శ్రీ కాకాని రమణారెడ్డి, ఎం. కోదండరామరెడ్డి (నెల్లూరు), పన్నారెడ్డి, శ్రీనివాసులురెడ్డి ప్రభృతులు ప్రసంగించారు. శ్రీ ఎస్. బాలకృష్ణారెడ్డి సభకు అధ్యక్షత వహించారు.

విద్యావిపృద్ధికి శ్రీ బాలకృష్ణారెడ్డి, శ్రీ ఎస్. జనార్దనరెడ్డి చేస్తున్న కృషిని మంత్రి కొనియాడారు. ఆ విద్యా సంస్థలపై చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని ఆయన ఖండించారు.

మంత్రి వాకాడు నుంచి కోటకు వచ్చి నప్పుడు జిల్లా పరిషత్ మాజీ అధ్యక్షుడు శ్రీ ఎస్. ఇంద్రశేఖరరెడ్డి, కావలిసభ్యుడు శ్రీ ఎస్. శ్రీనివాసులురెడ్డి స్వాగతం చెప్పారు. రైతులు పెక్కు మెమొరాండాలు సమర్పించారు.

పోలీసులపై నాటుసారా తయారు చేసే గుంపు దాడి

ఖమ్మంపాడులో ఎస్.ఐ.కి, సి.ఐ.కి దెబ్బలు

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

మధిర, అక్టోబరు 27— ఖమ్మం జిల్లా మధిర తాలూకాలో 21 వ తేదీ సాయంత్రం పోలీస్ సర్కిల్ ఇన్‌స్పెక్టరు శ్రీ మాధవరావు తన స్కిందిలో, విజయవాడ అడ్మినిస్ట్రేటివ్ ఇన్‌స్పెక్టరు అయిన సిబ్బందితో వివిధ గ్రామాలలో నాటు సారాను అక్రమంగా తయారుచేస్తున్న సారా బట్టీలమీద దాడులుచేసి అనేకచోట్ల సారాను పట్టివేశారు.

వీరంతా ఖమ్మంపాడు రాగానే గ్రామంలో నాటుసారాను తయారుచేసే లంబాడీలు, ఇతరులు సుమారు రెండువందల మంది ఒక్కుమ్మడిగా దండెత్తి వచ్చారు.

హఠాత్తుగా జరిగిన ఈ దాడిలో సి.ఐ. శ్రీ మాధవరావు, ఎస్.ఐ. శ్రీ సత్యనారాయణ తీవ్రంగా గాయపడినారు.

దుండగుల గుంపు రాళ్ళను, కర్రలను ఉపయోగించారు.

దెబ్బలలో శ్రీ మాధవరావు అక్కడే పడిపోయారు. అతను చనిపోయాడనితలచి వెంటనే శ్రీ సత్యనారాయణ జీవాన్ని తప్పుకొని వెళ్ళడానికి ప్రయత్నించారు. రాత్రి సాధ్యం కాలేదు. దుండగులు ఆయనను తరిమితరిమి కొట్టారు.

ఎలాగో తప్పించుకుని, కొందరు కానిస్టేబుల్స్ శ్రీ మాధవరావును జీపులో వేసుకొని మధిరకు తెచ్చి ఆసుపత్రిలో చేర్చారు.

ఎస్. ఐ. శ్రీ సత్యనారాయణకోసం వెతకగా వెతకగా ఒక పాకలో దెబ్బల బాధలో మూలుగుతూ ఉండడంచూసి వెంటనే ఒక ట్రాక్టర్ మీద వేసుకొని ఆయనను కూడా మధిరకు తీసుకొనివచ్చారు.

తీవ్రమైన, బలమైన గాయాలు తగలడంవలన కొంత ప్రమాదకరంగానే వున్నారని డాక్టర్ ప్రభాకర్‌రావు చెప్పారు.

ఖమ్మం జిల్లా డి.ఎస్.పి. శ్రీ కె. ఎస్. ఎస్. మూర్తి, ఆర్.డి.ఓ. ఖమ్మం నుంచి హుటాహుటిన వచ్చి జరిగిన సంఘటనలను క్షత గాత్రులనుంచి తెలుసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

డి. ఎస్. పి. రిజర్వు పోలీసును తీసుకొనివెళ్ళి దుండగులకోసం గాలిస్తున్నారు.

మంత్రిచే వరంగల్ హైకో షో రూమ్ సందర్శన

హైదరాబాదు, అక్టోబరు 27— చేనేత, జౌళి పరిశ్రమల మంత్రి శ్రీ కె. వి. కేశవులు గత శనివారంనాడు వరంగల్‌లోని హైకో షోరూమ్ మార్కెటింగ్ సెంటర్‌ను సందర్శించారు.

డిస్ట్రిక్ట్ మేనేజరు శ్రీ ఎస్. వెంకటస్వామి మార్కెటింగ్ సెంటర్ కార్యకలాపాలను మంత్రికి వివరించారు.

రిటేలర్లతో సహా వివిధ సమస్యలను మంత్రి నర్సించారు. హైకోఫ్యాబ్రిక్స్ హైదరాబాదు షోరూమ్ ఇన్‌చార్జి శ్రీ కె. ఓ. మాధవరావు, తెలంగాణా హాండ్‌లూమ్ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ బి. శ్రీరాములు, వరంగల్ జిల్లా పరిషత్ వైస్ఛైర్మన్ శ్రీ ఓ. జనార్దనరెడ్డి, కలెక్టరు పి. ఎ. తదితరులు వర్కర్లలో పాల్గొన్నారు.

హైకో సొసైటీలు తయారుచేసిన వివిధ రకాల వస్త్రాలను మంత్రి పరిశీలించారు.

గుంటూరు గ్రామీణం [illegible] "ఆంధ్రజ్యోతి" కార్యక్రమంకింద మురికి నిర్మూలన కార్యక్రమంలో పాల్గొన్న విజయవాడ కె. వి. ఎస్. కాలేజి విద్యార్థినీ విద్యార్థులు

వ్యాపార పద్ధతిలో చేనేత పరిశ్రమ పునర్వ్యవస్థీకరణ

హుజూరాబాద్‌లో మంత్రి శ్రీ కేశవులు వెల్లడి

హుజూరాబాదు, అక్టోబరు 27— మొన్న కరీంనగరంజిల్లా హుజూరాబాదు చేనేత పారిశ్రామిక సంఘం సర్వసభ్య సమావేశంలో ప్రసంగిస్తూ రాష్ట్ర చేనేత శాఖ మంత్రి శ్రీ కె. వి. కేశవులు చేనేత పరిశ్రమను వ్యాపారప్రధానులలో నడిపించడానికి ప్రస్తుత వ్యవస్థను పునర్వ్యవస్థీకరించవున్నామనీ ఈ పనిరానున్న కొద్ది నెలలలోనే జరగగలదని చెల్లడించారు.

సభకు సంఘం ప్రెసిడెంటు శ్రీ ఎం. వీరయ్య అధ్యక్షత వహించారు.

మంగళకు అవసరమైన విడిభాగాలు రాబోవేనెల్లను ప్రతి సంవత్సరం కోటి రూపాయలు విలువచేసేటివి బొంబాయి నుంచి తెప్పించుకున్నామనీ, ఈ విడిభాగాలను మన రాష్ట్రంలోనే ఉత్పత్తి చేయడానికి ఏర్పాట్లు జరుగుతున్నాయనీ కూడా శ్రీ కేశవులు చెప్పారు.

శ్రీ ఎం. మల్లయ్య స్వాగతం పలికారు. తెలంగాణా ప్రాంతీయ చేనేత కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ బి. శ్రీరాములు, హుజూరాబాద్ పంచాయతీ సమితి అధ్యక్షులు శ్రీ కె. సాయిరెడ్డి, పార్లమెంటు సభ్యుడు శ్రీ ఎస్. బి. గిరి, శ్రీ ఈగ శ్రీహరి, శ్రీ బి. జగన్నాథరెడ్డి ప్రభృతులు సభలో ప్రసంగించారు.

రమలాపురం

కమలాపురం చేనేత పారిశ్రామిక సహకార సంఘం రజతోత్సవం మహాసభలో వాల్గొంటూ చేనేత శాఖ మంత్రి శ్రీ కె. వి. కేశవులు కమలాపురంలో తయారుచేసే వస్త్రాల నాణ్యత చాలా బాగున్నదని, వీటిని విదేశాలకు పంపవచ్చునని ప్రశంసించారు.

వచ్చే మార్చిలోగానే చేనేత కార్మికులకు కనీసవేతనం గురించి సమగ్రమైన విధాన నిర్ణయాలను ప్రభుత్వం తీసికోబోతున్నదని మంత్రి స్పష్టంచేశారు.

మల్యాల సమితి

కరీంనగరం అక్టోబరు 27— కరీంనగరం జిల్లా మల్యాల పంచాయతీ సమితి 1975-76 బడ్జెట్టు అంచనాలు, 1974-75 సవరణ బడ్జెట్టును ఇటీవల జరిగిన సమితి సర్వసభ్య సమావేశంలో ఏకగ్రీవంగా ఆమోదించారు. సమావేశానికి ప్రెసిడెంటు శ్రీ ఎం. మల్లారెడ్డి అధ్యక్షత వహించారు.

నరసన్నపేటలో కోపరేటివ్ నూలు మిల్లు

మంత్రికి విజ్ఞప్తి పత్రం సమర్పణ

హైదరాబాదు, అక్టోబరు 27— శ్రీకాకుళం జిల్లా నరసన్నపేటలో సహకార రంగంలో ఒక పదునూలు మిల్లు (స్పిన్నింగ్ మిల్లు)ను నెలకొల్పాలని కోరుతూ చేనేత శాఖ మంత్రి శ్రీ కె.వి. కేశవులుకు జిల్లా చేనేత కాంగ్రెస్ కార్యదర్శి శ్రీ పి.వి. పార్వతీశం ప్రతి ఉత్పత్తి దార్లసంఘ కార్యదర్శి శ్రీ టి. దాస్జీ మొన్న ఒక విజ్ఞప్తిపత్రాన్ని సమర్పించారు.

రాయలసీమ జిల్లాలలో నేటి నుంచి ఇద్దరు రాష్ట్ర మంత్రుల పర్యటన

హైదరాబాద్, అక్టోబరు 27— రాయలసీమ అభివృద్ధి బోర్డు ఛైర్మన్ శ్రీ కె. వి. నరసప్ప, శ్రీ సంక్షేమశాఖ మంత్రిణి శ్రీమతి ఎం. లక్ష్మీదేవి, మద్య నిషేధ శాఖ మంత్రి శ్రీ డి. మునుస్వామి, చీఫ్ విప్ శ్రీ ఎ. వీరప్ప అక్టోబరు 28, 29, 30, 31 తేదీలలో సంయుక్తంగా కర్నూలు, అనంతపురం, చిత్తూరు, కడప జిల్లాలలో పర్యటిస్తారు. అనంతపురంలో డిసెంబరు మొదటి వారంలో ఏర్పాటుచేసిన రాయలసీమ సెమ్మార్యు, తరగతుల భూతుల వెనుకబడిన తరగతుల, అల్పసంఖ్యాకుల, ఇతర బలహీనవర్గాల మహాసభ సందర్భంగా వారు ఈ పర్యటన జరుపుతారు.

ఆ మహా సభలో కేంద్ర మంత్రి శ్రీ జగ్ జీవన్ రామ్, ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు, వెనుకబడిన తరగతుల కేంద్ర, రాష్ట్ర నాయకులు పాల్గొంటారు.

గోకినేపల్లిలో యువతి ఆత్మహత్య

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

గోకినేపల్లి, అక్టోబరు 27— ఖమ్మం జిల్లా గోకినేపల్లిలో ఉన్నత కుటుంబానికి చెందిన శ్రీమతి దావా బుజ్జాయి అనే 19 సంవత్సరాల యువతి స్థానిక మంచి నీటి సరఫరా పథకానికి చెందిన దావిలోపడి ఇటీవల ఆత్మహత్య చేసుకొన్నది.

ఈ యువతికి గత సంవత్సరమే సామాన్య రైతు కుటుంబానికి చెందిన శ్రీ చావా రాజేశ్వరరావుతో వివాహం అయినది. సంతానం లేదు.

ఆమెకు భర్తకు సరిపడలేదని, తన జీవితం వ్యర్థమైనదని ఆత్మహత్యకు ముందు ఆమె సుదీర్ఘమైన లేఖ వ్రాసినట్లు తెలియవచ్చినది.

తన పొంగ అస్తి తన అక్క కుమార్తెకు చెందవలెనని, మంగళసూత్రాన్ని తన ఇష్టదైవమైన వేములవాడ రాజరాజేశ్వరి దేవస్థానం ఉండిలో వేయవలెనని ఆమె తన తండ్రికి వీలునామా వ్రాసినది.

ముందిగొండ పోలీసులు వచ్చి పంచనామా జరిపి, లేఖను తీసికొని దర్యాప్తు చేస్తున్నారు.

పటుడు శ్రీ అరవపల్లి సుబ్బారావు మృతి

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

నరసరావుపేట, అక్టోబరు 27— "చింతామణి" నాటకంలో "సుబ్బిశెట్టి" పాత్రద్వారా ఆంధ్రప్రదేశ్‌లో ఖ్యాతిగాంచిన సుప్రసిద్ధ రంగస్థలి నటుడు "హాస్య నట చక్రవర్తి" శ్రీ అరవపల్లి సుబ్బారావు తమ 58వ ఏట గుంటూరు జిల్లా నరసరావుపేటలో మొన్న మృతి చెందారు. ఆయనకు కుమార్తె వున్నారు.

శ్రీ సుబ్బారావు పెక్కుమంది నటీనటులను తీర్చిదిద్దారు.

ఆయన మృతికి యునైటెడ్ డ్రమెటిక్ అసోసియేషన్ కార్యదర్శి శ్రీ అజీజ్ తమ సంతాపం ప్రకటించారు.

శ్రీకాకుళం విద్యార్థుల సేవాకార్యక్రమం

శ్రీకాకుళం, అక్టోబరు 27— శ్రీకాకుళం అర్ట్సు కాలేజీ విద్యార్థులు శ్రీకూర్మం వద్ద, శ్రీకళాశాల విద్యార్థినులు శ్రీకాకుళం వద్దమురికి వ్యాధుల నివారణ కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఈ సందర్భంగా శ్రీ కూర్మంవద్ద జిల్లా కలెక్టర్ శ్రీ టి. మని వెంకటప్ప అధ్యక్షతన ఇటీవల సభ జరిగింది. పౌరమిక సంక్షేమశాఖ డైరెక్టర్ శ్రీ కె. పురుషోత్తం ముఖ్యఅతిథిగా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

విద్యార్థులకృషినిస్థానిక రోటరీక్లబ్ అధ్యక్షుడు డాక్టర్ పి. జనార్దనరావు ప్రశంసించారు. ఇద్దరు ఉత్తమ విద్యార్థులను సన్మానించడం జరుగుతుందని ఆయన ప్రకటించారు.

శ్రీకూర్మం సర్పంచ్ వందనసమర్పణ చేశారు.

విజయనగరం నుంచి పక్ష పత్రిక ప్రారంభం

విజయనగరం, అక్టోబర్ 27— స్థానిక జర్నలిస్టు శ్రీ ఎస్. నారాయణరావు సంపాదకత్వాన వెలువడుతున్న "విజయరత్న" తెలుగు పక్షపత్రికను స్థానిక ప్రభుత్వ సంస్కృత కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ మహావాది శేషశాయి ఆవిష్కరించారు.

ఈ ఆవిష్కరణ సభకు అసిస్టెంట్ కలెక్టర్ శ్రీ వి. వి. జేహరి అధ్యక్షత వహించారు.

ఎడిటర్ శ్రీ నారాయణరావు తమ పత్రిక లక్ష్యాలను వివరించి, తమ కృషిలో సహాయం చేయవలసిందని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

కాకినాడ, అక్టోబరు 27— తూర్పు గోదావరిజిల్లా మండపేటలో ఆంధ్రప్రదేశ్ జనసంఘం వర్కింగ్ కమిటీ సమావేశం 29 వ తేదీన జరుగుతుంది.

శ్రీకాకుళంలో మంచినీటి సరఫరా

అధికారి వివరణ

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

శ్రీకాకుళం, అక్టోబరు 27— డిసెంబర్ 27 వ తేదీన జరుగనున్న మునిసిపల్ ఎన్నికల ఏర్పాట్లను జరుపుచేయడానికి ఇక్కడికి వచ్చినట్లు మునిసిపాలిటీ డైరెక్టర్ శ్రీ కె. ఎ. ఎం. అహ్మద్ మొన్న ఇక్కడ విలేకరులతో చెప్పారు. ప్రతి మునిసిపాలిటీ తన అభివృద్ధికిగాను ఒక మాస్టర్ ప్లాన్ సిద్ధంచేసుకోవాలని ఆయన అన్నారు.

పట్టణంలో నీటి సరఫరాను గురించి ప్రస్తావిస్తూ ఏడు లక్షల గ్యాలన్లను ప్రస్తుతం సరఫరా చేయడం జరుగుతున్నదని, పెరుగుతున్న జనాభాను అదనంగా నీటి సరఫరా చేయడానికి గాను ఒకటిన్నర లక్షల వ్యయంతో వాటర్‌వర్క్సును అభివృద్ధి చేయడం జరుగుతుందని శ్రీ అహ్మద్ తెలియచేశారు.

అక్టోబర్ 31, నవంబర్ ఒకటవ తేదీలలో విశాఖపట్నంలో శ్రీకాకుళం, విశాఖపట్నం, తూర్పు గోదావరి జిల్లాల కమిషనర్ల ప్రాంతీయ సమావేశాలు జరుగగలవని, మునిసిపల్ ఎన్నికలకు సంబంధించిన సమస్యలు, ఏర్పాట్లనుగురించి ఆసమావేశంలో చర్చిస్తారని ఆయన చెప్పారు.

ఆటువంటి సమావేశాలే నవంబర్ మూడవ తేదీన విజయవాడలోను, నవంబర్ అయిదవ తేదీన తిరుపతిలోను జరగగలవని ఆయన చెప్పారు.

వేరుసెనగ విత్తనాల సమస్య

శ్రీకాకుళం, అక్టోబరు 27— రాష్ట్ర ప్రభుత్వ సూచనగింజల శాఖ డైరెక్టర్ శ్రీ జి. వి. రమణమూర్తి మొన్న ఆమదాలవలస వచ్చారు. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ శ్రీ వి. రాజగోపాలరావు అధ్యక్షతన ఒక సమావేశాన్ని ఏర్పాటు చేసింది.

ఇప్పుడు వస్తున్న వేరుసెనగలో క్రొవ్వు శాతం అధికంగా వుంటున్నదని, అందువల్ల వేరుసెనగ నూనె ఆరోగ్యానికి భంగం కల్గించేదిగానే కాకుండా, కీళ్ళరికంవలె అగుపిస్తున్నదని శ్రీ రాజగోపాలరావు చెప్పారు.

ఈ కారణంతో భయపడిన వర్తకులు వేరుసెనగ కొనడం మానివేయడంతో రైతులు ఎంతో భయపడుతున్నారని, దానలు అలస్యంగా జరపడం వల్ల వేరుసెనగ కాయ పూర్తిగా పూరకపోవడం ఇలా జరిగిందని అనుమానిస్తున్నట్టు ఆయన చెప్పారు. ప్రభుత్వం వెంటనే మంచి విత్తనాలను సప్లయి చేయాలని ఆయన కోరారు.

శ్రీయుతులు వి. శ్రీరామరాజు, కె. జానకి రామయ్య, ఎల్లె సెట్టి సూర్యం, పి. సూర్యం, సత్యరాజు ప్రభృతులు ప్రసంగించారు.

ఇబ్బందుల పరిష్కారానికి అవసరమైన చర్యలు గైకొనడం జరుగుతుందని రైతు కార్యదర్శి హామీ ఇచ్చారు.

ఎడతెరపిలేని వానలతో ఒరిగి పాడైపోతున్న పైర్లు

—సాగర్ ఆయకట్టు రైతాంగం ఆందోళన

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

జూజూరునగరు, అక్టోబరు 27— నాగార్జునసాగరు ఎడమకాల్వ ఆయకట్టు ప్రాంతమైన నల్లగొండ జిల్లా హుజూరునగరు, మిర్యాలగూడెం తాలూకాలలోని లక్షలాది ఎకరాలలో వక్షం రోజులుగా నిరంతరం వర్షం కురుస్తున్నందున రైతాంగం నష్టపడే ప్రమాదం ఏర్పడినది.

ఇప్పటికే కోతల తరుణం దాటుతున్నా 'తెల్లహంస', 'జయ' మొదలయినవాటి కోతలు జరగక నష్టపోవడం, 'సమూరి', "అక్కుమ్మ" మొదలయినవి గాలిలో వచ్చే వర్షాలవల్ల పడిపోయి గొనుపోయే ప్రమాదంతో దిగుబడి విపరీతంగా తగ్గిపోయే స్థితి ఏర్పడినది.

సకాలంలో రసాయనిక ఎరువులు లభ్యమవ్వక, పేలాది ఎకరాలు ఎటువంటి ఎరువులు లేకుండానే పూడ్చులు పూరిచేసినందున, ఆశించిన రీతిగా పొలాలు చేకపోవడంతో ఈ సంవత్సరం రైతాంగాన్ని కృంగదీస్తున్నది.

రక్షాసంస్థ స్థాపన

జూజూరునగరు, అక్టోబరు 27— నల్లగొండ జిల్లా హుజూరునగరు పట్టణంలో ని ప్రముఖులు, కళాకారులు మొన్న శ్రీ ఎం. వి. ఎస్. ఆచార్య అధ్యక్షతన సమావేశమై "శ్రీ వాణీ లలిత కళా కేంద్ర" కళాసంస్థను స్థాపించి ఈ కింది కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు:

అధ్యక్షులు: శ్రీ కె. వి. రెడ్డి. ఉపాధ్యక్షులు: శ్రీ పి. కోటేశ్వరరావు, కార్యదర్శి: శ్రీ ఎ. నాగేంద్రరావు. సహాయ కార్యదర్శి: శ్రీ కె. హరిప్రసాద్. కోశాధ్యక్షులు: శ్రీ వి. వెంకట్. కృష్ణమూర్తి.

విద్యార్థుల అరెస్టుపట్ల ప్రగతిశీల మహిళా సంస్థ అభ్యంతరాల నిరసన

హైదరాబాద్, అక్టోబరు 27— ఉస్మానియా విశ్వవిద్యాలయం ఆవరణలో మొన్న జరిగిన కత్తిపోట్ల సంఘటనలో అమాయకులైన పి. డి. ఎస్. యు. విద్యార్థులు పదిమందిని అరెస్టుచేయడాన్ని ప్రగతిశీల మహిళా సంస్థ అధ్యక్షురాలు కుమారి కె. లలిత మొన్న ఒక ప్రకటనలో ఖండించారు.

సంఘటనలో భాగస్వామ్యం వున్న గూండాయిజం వృత్తిగా కలిగినవారిని పోలీసులు వదిలిపెట్టారని ఆమె ఆరోపించారు.

అతివృష్టివల్ల ప్రజల నిత్య జీవితం స్తంభన

రాజంపేట తాలూకాలో పొంగుతున్న వాగులు

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

రాజంపేట, అక్టోబరు 27 — కడపజిల్లా రాజంపేట తాలూకాలో గత మూడు రోజులుగా ఎడతెగని తీవ్రమైన వర్షాలవల్ల సామాన్య ప్రజానీకం జీవనం స్తంభించిపోయినది.

గత మూడు సంవత్సరాలుగా ఇంతటి తీవ్రమైన వర్షం రాజంపేట తాలూకాలో లేదు.

ఈ వర్షం పరితంగా చక్రాలు మరుగు నీరు మొన్నటినుంచి రోడ్డుపెనుంచి ప్రవహించడంవల్ల ఇతర గ్రామాలకు వెళ్ళవలసిన బస్సులు నిలిచిపోయాయి.

ఇక్కడికి నాలుగుమైళ్ళ దూరానవున్న ఓటుకూరులో రెండు లోతైన వర్షాలవల్ల రోడ్డు తప్పిన కారణంగా ప్రక్కనవున్న గుంటలలోకి గిగిబడిపోయాయి.

ఓటుకూరుకు కొంచెందూరాన ట్రాక్టరు కూడా దిగబడిపోయినది.

వర్షాలవల్ల కమలాపురం, సిద్ధవటం, పెన్నానది నదులు పొంగడంతో బస్సులు నిలిచిపోయాయి.

విద్యార్థుల ఆటల పోటీలు

రాజంపేట, అక్టోబరు 27— కడప జిల్లా సెకండరీ పాఠశాలల క్రీడోత్

విద్యుచ్ఛక్తిపై కోత కొనసాగింపుపట్ల నిరసన

రాష్ట్ర వాణిజ్య పరిశ్రమల మండలుల సమాఖ్య అధ్యక్షుని ప్రకటన

(ఆంధ్రజ్యోతి ప్రతినిధి)

హైదరాబాదు, అక్టోబరు 27— విద్యుచ్ఛక్తిపై విధింపబడిన కోతను హెచ్చు సెనాల్టీలతో కొనసాగించడం పట్ల తీవ్ర నిరసన తెలుపుతూ రాష్ట్ర వాణిజ్య పరిశ్రమల మండలుల సమాఖ్య అధ్యక్షుడు శ్రీ ఆర్.డి. షా ఒక ప్రకటన చేశారు.

విద్యుచ్ఛక్తి సమృద్ధిగా లభిస్తున్నప్పటికి విద్యుచ్ఛక్తిబోర్డు విద్యుత్తును పూర్తిగా నిరఖరా చేయడానికి బదులు విద్యుచ్ఛక్తిపై విధింపబడిన కోతను కొద్దిగా సడలించడానికి యాచిస్తున్నదని ఆయన అన్నారు.

విద్యుత్ వాడకంపై విధించిన ఆంక్షలు, వున్న పెనాల్టీలుచెల్లించబడుగా వుండడమే కాక పరిశ్రమల అభివృద్ధికి పెద్ద అవరోధంగా ఏర్పడాయని, కొత్త పరిశ్రమలు ప్రారంభించడానికి ఆటంకంగా వుంటాయని, శ్రీ ఆర్. డి. షా పేర్కొన్నారు.

విద్యుచ్ఛక్తిపై కోత కొనసాగించడం వల్ల పారిశ్రామిక వాణిజ్యవర్గాలవారు నష్టం ఇబ్బందులు, సమస్యలను ఎదుర్కొంటున్నారని, వారు ఈ పరిస్థితిపట్ల ఆందోళన చెందుతున్నారని శ్రీ షా తెలుపుతూ పరిస్థితిని మెరుగుపరచడానికి సత్వరచర్యలు తీసుకోవాలని విద్యుచ్ఛక్తి బోర్డు అధికారులను కోరారు.

శానిటరీ ఇన్‌స్పెక్టర్ల కోర్సు అనుబంధ పరీక్షలు

డిసెంబరు 16నుంచి ప్రారంభం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాదు, అక్టోబరు 27— శానిటరీ ఇన్‌స్పెక్టర్ల సర్టిఫికెట్ కోర్సు అనుబంధ పరీక్షలు డిసెంబరు 16 నుంచి 13 వ తేదీ వరకు విశాఖపట్నంలోని ఆంధ్రమెడికల్ కాలేజి, గుంటూరు మెడికల్ కాలేజి, కర్నూలు మెడికల్ కాలేజి, హైదరాబాద్‌లోని ఉస్మానియా మెడికల్ కాలేజి, గాంధి మెడికల్ కాలేజిలలో జరుగుతాయి. పరీక్ష ఫీజు చెల్లించడానికి ఆఖరు తేదీ నవంబరు 15. జరిమానాతో 25 వ తేదీలోపల చెల్లించవచ్చు.

ఇటీవల ఢిల్లీ పోలీసులు పట్టుపన్న కొన్ని శిల్పకళా ఖండాలు 1974 ఆగస్టు 20—సెప్టెంబర్ 5వ తేదీ మధ్య న్యూఢిల్లీలో పోలీసులకు దొరికిన అపహృత కళా ఖండాలలో ఇవి కొన్ని

రెస్ట్ ఆఫ్ ఇండియా జట్టు 307 పరుగులకు ఆలౌట్

మధ్యవరుస బ్యాట్స్‌మన్ వైఫల్యం

అహ్మదాబాదు, అక్టోబర్ 27— నేడు మూడవ రోజున ఇరానీ కప్ పోటీలో రెస్ట్ ఆఫ్ ఇండియా జట్టు 307 పరుగులకు ఆలౌట్ అయింది. దీనిలో మొదటి ఇన్నింగ్స్‌లో కర్ణాటక్‌కు 52 పరుగుల అధిక్యత లభించింది.

ప్రారంభ బ్యాట్స్‌మన్ 156 పరుగులతో అజేయంగా వున్నాడు. చేరి 56 పరుగులు సాధించాడు. మధ్య వరుస బ్యాట్స్‌మన్ విఫలమయ్యారు.

లంచ్ విరామ సమయానికి రెస్ట్ ఆఫ్ ఇండియా జట్టు ఎనిమిది వికెట్ల నష్టానికి 265 పరుగులు చేసింది. గవాస్కర్ 137 పరుగులతోను, చేరి 37 పరుగులతోను బ్యాట్ చేస్తున్నారు.

ప్రసన్న 62 పరుగులకు నాలుగు వికెట్లను, తుంద్రశేఖర్ 110 పరుగులకు నాలుగు వికెట్లను నష్టపరిచారు.

కర్ణాటక జట్టు తన తొలి ఇన్నింగ్స్‌లో 359 పరుగులు సాధించింది.

వెయిట్‌మాన్ కప్ టెన్నిస్

డిల్లీ, అక్టోబరు 27— వెయిట్‌మాన్ కప్ టెన్నిస్ పోటీలో ఇంగ్లండ్ అమెరికాపై 6-1 తేడాతో గెలుపొందింది. 1924 తర్వాత ఇంత పెద్ద అధిక్యతతో బ్రిటన్ గెలుపొందడం ఇదే ప్రథమం.

జాతీయ బ్యాడ్మింటన్ పోటీలు

న్యూఢిల్లీ, అక్టోబర్ 27— జాతీయ అంతర్రాష్ట్ర బ్యాడ్మింటన్ పోటీలు లూధియానాలో డిసెంబరు 22 నుంచి 29 వరకు జరుగుతాయని బ్యాడ్మింటన్ అసోసియేషన్ కార్యదర్శి శ్రీ ఎస్. ఆర్. బాబా నేడిక్కడ చెప్పారు.

దక్షిణప్రాంత టేబుల్ టెన్నిస్ పోటీలు

ఉదకమండలం, అక్టోబరు 27— ఇక్కడ జరుగుతున్న దక్షిణ భారత ప్రాంతీయ టేబుల్ టెన్నిస్ పోటీలలో రెండవస్థానం పొందిన తర్బూడ్ జయంత్ ఆంధ్రప్రదేశ్‌కు చెందిన ఎ. టి. ఎం. యాహ్యా చేతిలో కొద్దిలో ఓటమి తప్పించు

దేశానికి 'జాతీయత, దేశభక్తి' కొరత

మంత్రి రాజమల్లు వివరణ

హైదరాబాద్, అక్టోబర్ 27—దేశంలో ఆహారం మొదలగువాటి కరవులోటాటు మరొక కొరతకూడా వున్నదని ఆరోగ్య వైద్యశాఖమంత్రి శ్రీ కె రాజమల్లు నిన్న తెలియచేశారు.

ఆయన ఆ కొరత గురించి ప్రస్తావించి అది దేశభక్తి, జాతీయతేనని అన్నారు.

దేశభక్తి, జాతీయత పనివారిలో కల్పించేందుకు అవసరమైన పాఠ్య గ్రంథాలను ప్రభుత్వం రూపొందించే అగత్యంవున్నదని మంత్రి తెలిపారు.

నిన్న సాయంత్రం ఇక్కడ కేశవ్ మెమోరియల్ హైస్కూలులో జరిగిన చివరి రోజు బాలల మహోత్సవాలకు అధ్యక్షత వహిస్తూ ఈ విషయాన్ని తెలియచేశారు.

సత్తుపల్లిలో "కరుణశ్రీ"కి సన్మానం

సత్తుపల్లి, అక్టోబరు 27— 'కరుణశ్రీ' శ్రీ జంధ్యాల పాపయ్య శాస్త్రిని ఖమ్మంజిల్లా సత్తుపల్లిలో ఇటీవల కళా భారతివారు సన్మానించారు.

కార్యదర్శి శ్రీ ఎం. కృష్ణమూర్తి స్వాగతం పలికారు, డాక్టర్ ఎల్. మల్లీశ్వరరావు సభకు అధ్యక్షత వహించారు. శ్రీ కె. వి. సుబ్బారావు పంచన సమర్పణం చేశారు.

పురుషుల డబుల్స్ పోటీలో కర్నూలు జంట విజయం

ఆంధ్ర షటిల్ బ్యాడ్మింటన్ నాలుగవ రోజు ఆట ఫలితాలు

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

కర్నూలు, అక్టోబరు 27— నిన్న జరిగిన ఆంధ్ర షటిల్ బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్ పురుషుల క్విర్టర్ ఫైనల్స్‌లో రెండవ స్థానం పొందిన విజయవాడకు చెందిన రంజన్‌రాయ్ చీరాలకు చెందిన ఫాణీరావు చేతిలో ఓడిపోయారు.

తీవ్రంగా సాగిన ఈ పోటీలో ఫాణీరావు 15-7, 15-3 స్కోరుతో గెలుపొందారు. శ్రీ రావు కారంచేడులోని స్టేట్ బ్యాంకి బ్రాంచిలో ఉద్యోగి.

పురుషుల డబుల్స్‌లో కర్నూలుకు చెందిన శ్రీ కె. ఎస్. ఎస్. రెడ్డి, జి. నాగలక్ష్మీరెడ్డి తమ ప్రత్యర్థులైన నరసరావుపేటకు చెందిన పాణీరావు, సత్యనారాయణలను మూడు సెట్లలో 12-15, 15-12, 18-16 స్కోరుతో ఓడించి అశ్చర్యం కలిగించారు.

స్త్రీల క్వార్టర్ ఫైనల్ పోటీలో విజయవాడకు చెందిన కుమారి ఇందిర తొలుత ఒక గేమ్ వెనుకబడింది కాని ఆ తర్వాత సునాయాసంగా ఆడి, రెండవ స్థానం పొందిన రాజమండ్రికి చెందిన పద్మజను ఓడించింది. స్కోరు: 9-12, 11-9, 11-7.

స్త్రీల డబుల్స్ పోటీలో విజయవాడకు చెందిన ప్రతిభ, అల్లి, చీరాలకు చెందిన మంచెర్ల, రూత్—పెషు ఫైనల్స్‌కు చేరుకున్నారు. క్వార్టర్ ఫైనల్‌పోటీలో వీరు కర్నూలుకు చెందిన భారతి, సరోజినిలను, రాజమండ్రికి చెందిన పద్మజ, అనంతలను ఓడించారు.

మెన్స్ సింగిల్స్ క్వార్టర్ ఫైనల్స్‌లో రేపల్లెకు చెందిన ఎం. వి. రావు విజయవాడకు చెందిన డాక్టర్ బి. మోహనరావును ఓటించి ఆశ్చర్యం కలిగించారు. మెన్స్ డబుల్స్‌లో కర్నూలుకు చెందిన కె. ఎస్. ఎస్. రెడ్డి, నాగిరెడ్డి, రాజమండ్రికి చెందిన బలరామ్‌రెడ్డి, కాళీదాస్, విజయవాడకు చెందిన డాక్టర్ మోహనరావు, ముఖర్జీలు తేలికగా సెమీఫైనల్స్ దశకు చేరుకున్నారు.

ఫస్ట్‌రౌండ్‌లో గుంటూరుకు చెందినక్లబ్ బాయ్ శౌరి విజయవాడకు చెందిన ప్రథమ స్థానం పొందిన కిరణ్‌ను ఓడించి చకితులను చేశాడు.

పురుషుల సింగిల్స్ ఈవెంట్‌లో వా త్రే దుకు చెందిన చోప్రా రమురామ్, కాళీదాస్, బందరుకు చెందిన రవీంద్ర సుకుమార్ క్వార్టర్ ఫైనల్స్‌కు చేరుకున్నారు.

సంగ్రహ వార్తలు

అంతర్జాతీయ సహాయ కార్యక్రమంలో మార్పులకు విజ్ఞప్తి

పారిస్, అక్టోబర్ 27— సమితిద్వారా జరిగే అంతర్జాతీయ సహాయ కార్యక్రమం విధానాలలోను, సూత్రాలలోను మార్పులు అవసరమని కేంద్ర విద్యామంత్రి మార్షల్ హాసన్ చెప్పారు. అంతర్జాతీయంగా సాంకేతిక విజ్ఞానం మార్చిడి ప్రయోజనకరంగా వుండాలంటే, ఇచ్చేవారు, పుచ్చుకొనేవారి వైఖరిలో మార్పులు రావలసివుంటుందని ఆయన ఇక్కడ యునెస్కో సమావేశంలో ఇండియా ప్రతినిధివర్గ నాయకుడుగా పాల్గొంటూ స్పష్టం చేశారు.

స్మగ్లింగ్ నిరోధంపై భారత్ - బంగ్లా చర్చలు

ఢాకా, అక్టోబర్ 27 — సరిహద్దులో స్మగ్లింగ్‌ను అరికట్టేందుకు గైకొనదగు చర్యలను పరిశీలించేందుకు బంగ్లాదేశ్ రెవిన్యూ, భారత సరిహద్దు భద్రతాదళం అధికారులు త్వరలోనే సమావేశమౌతారు.

ముజిబ్ ఈజిప్టు పర్యటన

ఢాకా, అక్టోబర్ 27—ఈజిప్టులో అయిదు రోజుల పర్యటనకుగాను బంగ్లాదేశ్ ప్రధాన మంత్రి షేక్‌ముజిబుర్‌రహమాన్ నవంబరు అయిదునబయలుదేరివెళ్ళనున్నట్టు విదేశాంగ శాఖ అధికారులు తెలియజేశారు.

నైజీరియా ఆఫ్రికా భవిష్యత్తుపై సౌదీ అరేబియా సూచన

న్యూయార్క్, అక్టోబర్ 27—రెండేళ్ళ పాటు త్రివిధ ప్రభుత్వ పరిపాలన సాగించిన తదనంతరం నైజీరియా ఆఫ్రికాను ఐక్యరాజ్యసమితి పర్యవేక్షణలో వుంచాలని సౌదీ అరేబియా నిన్న భద్రతా సమితిని కోరింది.

బంగ్లాదేశ్‌కు తుపాను తాకిడి

ఢాకా, అక్టోబరు 27—బంగ్లాదేశ్‌లోని పోర్టుజిల్లాకు మున్న తుపానుతాకిడి తగిలింది. కరోటానదిలో రెండు వందల మందిని తీసుకువెళుతున్న రెండు ఎడివలు మునిగిపోయాయి. ఎనిమిది మంది పిల్లల మృతదేహాలు దొరికాయి. ఇంకా 30 మంది జాడ తెలియవలసి వున్నది.

సిక్కుల తలపాగాల సమస్యపై లీడ్స్ బస్ డ్రయివర్ల సమ్మె

లీడ్స్, అక్టోబర్ 27— ఇద్దరు సిక్కు బస్సు డ్రయివర్లను తలపాగాలు పెట్టుకోవడానికి అనుమతించారనే ఆరోపణపై బస్సు కార్మికులు నిన్న అనధికార సమ్మె జరిపారు. కార్మిక సంఘం విజ్ఞప్తి తిరస్కరించి వీరు సమ్మె చేశారు. అయితే కొన్ని బస్సులు తిరుగుతూనే వున్నాయి. ఈ వివాదం కారణంగా ఇద్దరు సిక్కులను పూర్తి జీతం మీద సస్పెండ్ చేశారు.

సైప్రస్ సమస్యకు పరిష్కారం : ఆలీన దేశాల ప్రయత్నం

న్యూయార్క్, అక్టోబరు 27—సైప్రస్ సమస్యను పరిష్కరించాలని కోరే ముసాయిదాతీర్మానాన్ని ఇండియాతో సహా అలీనదేశాలు ఐక్యరాజ్య సమితి జనరల్ అసెంబ్లీ సదూరేశంలో ప్రతిపాదించనున్నాయి.

సైప్రస్ తీర్మానం

న్యూయార్క్, అక్టోబరు 27—సైప్రస్ నుంచి విదేశీ సేనలన్నీ సత్వరం ఉపసంహరించుకోవాలని కోరే తీర్మానాన్ని ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీలో సైప్రస్ నిన్న స్వయంగా ప్రతిపాదించింది.

దక్షిణ వియత్నాం జాతీయ విముక్తి సంఘటన ఆరోపణ

సైగాన్, అక్టోబరు 27— అమెరికా అదేశాలపై, సైగాన్‌కు ఉత్తరంగా వున్న తన కేంద్ర కార్యాలయంపై దక్షిణ వియత్నాం బాంబు విమానాలు నిన్న దాడులు చేసినట్టు జాతీయ విముక్తి సంఘటన ఆరోపించింది. ఈ దాడులు పరిశీలనగా అస్తి నష్టం, జననష్టం సంభవించినట్టు పేర్కొన్నది.

పెద్ద వార్తా సంస్థలపై నూరుల్ హసన్ విమర్శ

పారిస్, అక్టోబరు 27—వర్తమానదేశాల గురించి పూర్తిగా నిరాశాపూరితమైన వార్తలను, చిత్రణను ప్రపంచంలోని పెద్ద వార్తా సంస్థలు ఇస్తున్నాయని ఇండియా విద్యామంత్రి ప్రొఫెసర్ నూరుల్ హసన్ ఇక్కడ యునెస్కో సమావేశంలో ప్రసంగిస్తూ విమర్శించారు.

ప్రెసిడెంట్ ఫోర్డ్‌పై నీగ్రో నాయకుల విమర్శ

వాషింగ్టన్, అక్టోబర్ 27—మసాచుసెట్స్‌లోని బోస్టన్‌లో 'బసింగ్' పద్ధతికి వ్యతిరేకత తెలిపినందుకు ప్రెసిడెంట్ ఫోర్డ్‌పోర్డ్‌ను ఎనిమిదిమంది నీగ్రో నాయకులు విమర్శించారు (ఒకజాతి నివసిస్తున్న తెగ బసింగ్ అంటారు

విశాఖలోని రొయ్యల కంపెనీ ఉద్యోగుల పని పరిస్థితులు

రాష్ట్ర సి. ఐ. టి. యు. నాయకుల విజ్ఞప్తి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, అక్టోబరు 27— యూనియన్ కార్బైడ్‌కు చెందిన విశాఖపట్నంలోని రొయ్యల కంపెనీలో పనిచేసే ఉద్యోగుల పని పరిస్థితులు దారుణంగా వున్నాయని రాష్ట్ర సి. ఐ. టి. యు. ప్రధాన కార్యదర్శి శ్రీ సుందరాయ ప్రసాదరావు, కార్యదర్శి శ్రీ ఎస్. వి. భాస్కరరావు నిన్న ఒక ప్రకటనలో ఆరోపించారు.

రొయ్యలు పట్టుకోవడానికి సముద్రంలోకివెళ్ళే ఉద్యోగులు 21 గంటలపాటు, శీతలగిడ్డంగి, ప్యాకింగ్ శాఖలలో పనిచేసేవారు మోకాలిలోతు నీటిలో, అపరిశుభ్ర పరిస్థితిలో ఎనిమిది గంటలసేపు ఏకధాటిగా పని చేయవలసివస్తున్నదని వార్తాప్రకటనలో పేర్కొన్నారు.

మూడు సంవత్సరాలుగా పనిచేస్తున్న ఉద్యోగులకుకూడా సర్వీసుభద్రతలేదనీ, ఇటీవల ఎనిమిదిగంటల పని నిర్ణయించమన్న కారణంతో 26 మందిని ఉద్యోగాల నుంచి తొలగించడం జరిగిందని వారు తెలియజేశారు. వారిని తిరిగి పనిలో చేర్చుకోవాలని, ప్రభుత్వం వారి పనిపరిస్థితులపై విచారణ జరపాలని కార్మిక నాయకులు ఆ ప్రకటనలో విజ్ఞప్తిచేశారు.

ప్రాంతంలోని స్కూళ్ళకు మరొక జాతికి చెందిన పిల్లలను బస్సులో తీసుకువెళ్ళే పద్ధతిని బసింగ్ అంటారు

అఖిల భారత పాప్యులారిటీ పోటీ

సహాయమునకు 45 మొదటి బహుమతి : ఒక రాజదూత్ మోటార్‌సైకిల్ లేదా మొత్తంగలనమానా టెలివిజన్ సెట్టు. 2 వ బహుమతి : ఒక టేపు రికార్డరు లేక ఆటోమేటిక్ కెమెరా. 3 వ బహుమతి: (100) 'బోయో' జపాన్ మోడల్ 3 బ్యాండ్ ఆల్‌వేవ్‌లు ట్రాన్సిస్టరు ధర:రు.290/-లో సగం ధర. ప్రమోటర్ల తీర్మానం బాయిమైనది.

14	13	18
19	15	11
12	17	16

ఎంట్రీ ఫీజు లేదు : తెల్లకాగితంపై పై విధముగా తొమ్మిది ఖాళీ గడులను చేసి. 12 (ఎన్నిండు) నుంచి 20 (ఇరువది) వరకు గల అంకెలను నిలువుగా, అడ్డంగా. అయిమూలగా ఎటుకూడినా మొత్తం 76 (నలభై ఎనిమిది) వచ్చునట్లు ఒక అంకెను ఒకేసారి ఉపయోగించి పై ఖాళీ గడులను పూరించాలి. గెలుపొందినవారు బహుమతికి సంబంధించిన పోస్టేజీ. ప్యాకింగ్. లై సెన్సు ఫీజు చెల్లించాలి. ఎంట్రీలు హిందీ లేక ఇంగ్లీషులో పంపాలి ఫలితములకొరకు 45 పైసల స్టాంపులు పంపాలి.

ఆఖరి క్లోజింగ్ తేదీ : 21-11-74 ఫలితం తేదీ : 22-11-74

Director - KODEK PHILIPS (AJ-48) P O Box No 1686 DELHI-6

ఆంధ్రజ్యోతి

సచిత్ర వారపత్రిక

విష్ణుచక్రాల్లాటి కథలు, నీపుటపాకాయలు సినిమ్రీల్స్ మరిపించి మురిపించే కాట్టూన్లు చిచ్చుబుడ్లలా ముత్యాల చెలుగుల్ని నేలనుండి నింగికి విరజిమ్మే రెండు నవలలు. పుతాదాలు. కాకరపువ్వొత్తుల్లాటి కవితలు. దీపావళి కథల పోటీలో బహుమతులు గెల్చుకున్న మూడు మిరుమిట్లైన అటంబాంబులు మరికొన్ని టపాకాయల్లాటి కథలు, తారల్తో తారాజువ్వల్లాటి ఇంటర్వ్యూలు. ప్రత్యేక సినిమా వ్యాసాలతో 1/4 డెమ్మీ సైజులో శ్రీ బాపు గీచిన దీపావళి పండుగంత అందమైన రంగు రంగుల ముఖచిత్రంతో నవంబరు మొదటి వారానికే వెలువడుతుంది.

రెండువందల పేజీల సాహిత్య బాణ సంచిక, మూడురూపాయల ఆనంద దీపావళి ప్రత్యేక వంచిక.

ఆంధ్రజ్యోతి

సచిత్ర వారపత్రిక

తెలుగు పాఠకుల మనసులపై పూలజల్లు కురిపించే ముచ్చటైన

మూడు సీరియల్స్

ప్రఖ్యాత నవలా రచయిత్రి శ్రీమతి ద్విపేదుల విశాలాక్షి నవీనాత్మ నవల

జారుడు నెట్లు

నవయువ రచయిత్రి శ్రీమతి చిలూకెట్టి సూర్యకుమారి ఒర్లు జలదరించే సస్పెన్సుతో చిత్రించిన

పాము పగ

కొత్త రచయిత్రి తరాల అంతరాలపై యువతరానికి పాతతరంతో రగులుతున్న సంఘర్షణ రసవత్తరంగా చిత్రించిన

ఇది మా తరం కథ

(1-11-74 నుంచి ప్రారంభమయిన ఈ సీరియల్స్‌ను 45-11-74 నుంచి 1/4 డెమ్మీ సైజులో వెలువడే పత్రికలో చదివి ఆనందించండి)

Printed and Published by K.L.N. Prasad at Andhra Printers Ltd., Vijayawada-10. Editor Narla Venkateswara Rao

ఆకాశవాణి

మంగళవారం, అక్టోబరు 29

విజయవాడ

ఉ॥ 7-30 ఫిల్మ్‌గేయాలు. 7-45 సుబ్బన్న సంగీత్. 8-20 చదలవాడ సత్యనారాయణ: వయొలిన్. మ॥ 1-20 చిత్రతరంగిణి. 1-30 కథంబ కార్యక్రమం. సమర్పణ: ఏలూరు సరస్వతి కళానిలయం. సా॥ 6-20 లలిత సంగీతం. 7-45 యువవాణి. 9-15 స్పాట్ లైట్. 9-30 జాతీయ ప్రసంగం.

హైదరాబాద్ — ఎ

ఉ॥ 6-40 సూక్తిముక్తావళి: సురభి నరసింహం. 7-45 చిత్రతీపేడు మ॥11-45ఉన్నత పాఠశాలలకు: అనాటి గుప్త సామ్రాజ్యం: సంధానం: బి.వి.ఎస్.జయలక్ష్మి. 12-05ఎ. కె.సి నటరాజన్: క్లారినెట్. 1-30 పదితా వాణి. సా॥5-30 పాలాల సావిత్రీదేవి. 6-30 మావూరు-నాడు-నేడు: ఉట్లపల్లి-ప్రసంగం. టి. సుధాకర రెడ్డి. 7-15 గ్రామస్థులరేడియో గోష్ఠి. 8-00 గదరాసుమతి: నాటిక. రచన: పి. వెంకటేశ్వరరావు. 9-15 వాద్యగోష్ఠి. 9-45 సిల్మ్‌ట్యూన్లు. 10-00 రేడియోసంగీత సమ్మేళనం-మధురై ఎస్. సోమసుందరం: గాత్రం. 11-00 రేడియో సంగీత సమ్మేళనం ఎం. ఎల్. వసంతకుమారి: గాత్రం. టి ఎం. ప్రభావతి: గాత్రసహాయం.

హైదరాబాద్ — బి

ఉ॥ 7-05 వి. మాంతిలత. 7-20 ఎ. నరసింహన్‌తో గోష్ఠి. 7-30 చిత్రతీపేడు. 8-10 సి. అమూరాథ: వీణ. 9-00 వి.ఆర్. అత్వాలే. మ॥ 2-00 కిల్మిగానే. సా॥ 5-30 లలితా దంతాలే. 5-45 చిత్రతీపేడు. 7-05 ఆర్. గీత. 8-35 నరశాకపూర్. ప్రేమ్‌నాథ్. అమర్‌నాథ్. బిరోజ్‌కుమార్. ఎం.బి. మథార్. 9-00 విస్కాల్ హాస్యసరిహద్.

మద్రాసు — ఎ

ఉ॥ 6-35 సంగీతామృతం: జి. ఎస్. దాసుడ్రమ్మాల్యాం. 7-35 ఎస్. ఊనకి. ఎస్. పి. దాసు బహ్మణం. 7-45 చిత్రగానం. 8-00 ప్రేమగాథాలిహరన్. పి. ఎల్. వేమగిరి: వయొలిన్. వాల్టాట్ ఆర్. హరిహరన్: మృదంగం. ఉపేయాల్బురం. కె. నారాయణస్వామి: ఘటం మ॥ 12-02 కె. సరోజ. 12-50 కె. వీరమణి. రాధ. 1-30 చిత్రగానం. సా॥ 5-10 కె. ఎస్. నారాయణస్వామిపిళ్ళై: నాదస్వరం. సి కె. సుసీలమాల: వీణ. 6-05 చిత్రగానం. 8-00 ఆర్. జయలక్ష్మి: వీణ. పి. శ్రీనివాసన్: మృదంగం. 9-30 నృత్యనాటిక.

రాష్ట్రోద్యోగులపట్ల ప్రభుత్వ వివక్షా వైఖరి

ఎన్.జి.ఓ.ల సంఘ నాయకుని హెచ్చరిక

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, అక్టోబరు 27—

పూర్తిగా అన్యాయమైన, వివక్షతకు రాష్ట్రోద్యోగులు గురౌతున్నారని రాష్ట్ర ఎన్. జి. ఓ.ల సంఘ గౌరవాధ్యక్షుడు, శాసనసభ్యులు శ్రీ ఎ. శ్రీరాములు నేడు అన్నారు. మధ్యాహ్న పత్రికలలో తెలియచేసిన 'సర్వీసెస్ ట్రిబ్యునల్' త్వరలో ఏర్పాటు చేయడం జరుగుతుందని, స్థానిక, ప్రాంతీయ, రాష్ట్ర క్యాడర్లను నిర్వర్తిస్తూ ఒకటి, రెండు నెలలలో రాష్ట్రపతి ఉత్తర్వు జారీ చేయడం జరుగుతుందని ముఖ్యమంత్రి ప్రకటించిన ఫలితంగా ఈ పరిస్థితి ఎర్పడిందని ఆయన అన్నారు.

దేశానికంతటికి చెందిన ఒక పత్రికా ప్రకటనలో, ఆ పత్రికల ప్రచారం ఉద్యోగులు తమ ఇబ్బందులను రోడ్డుద్వారా ప్రదర్శించకోడానికి వీలు లేదని "సర్వీసు ట్రిబ్యునల్" అని చెప్పేదాని ద్వారానే తీర్చుకోవాలని శ్రీ శ్రీరాములు తెలియచేశారు.

ఆ ట్రిబ్యునల్ నిర్ణయాలను ఉద్యోగులు కట్టుబడి ఉండాలి. కాని, ప్రభుత్వం కట్టుబడి ఉండనక్కరలేదు. ఆ నిర్ణయాలను ప్రభుత్వం మార్పు చేయవచ్చు. సవరించవచ్చు. లేదా మూలకెత్తవచ్చు. రాష్ట్ర పునర్నిర్మాణంవల్ల అలా తీసే సర్వీసు సమస్యలు పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వపు విధానాన్ని దృష్టిలో ఉంచుకున్నప్పుడు, ట్రిబ్యునల్ నుంచి, దీని నిర్ణయాలను ప్రభుత్వం పరిశీలిస్తుంది. ఎలాంటి న్యాయం జరుగుతుందో ఎవరైనా ఊహించుకోవచ్చు నని ఆ ప్రకటనలో అయన పేర్కొన్నారు.

అందువల్ల కోర్టుల ద్వారా తమ సమస్యలు పరిష్కరించుకునే హక్కును ఉద్యోగులు, వారి సంఘాలు వదులుకోవు. ఈ విషయాలను ఉద్యోగులపై రుద్దవచ్చునని ముఖ్యమంత్రి భావిస్తే, పొరపాటు చేసినవారౌతారని శ్రీ శ్రీరాములు హెచ్చరించారు.

రాష్ట్ర మంత్రి శ్రీ డి. మునుస్వామి పర్యటన కార్యక్రమం

హైదరాబాద్, అక్టోబరు 27 — రాష్ట్ర మత్స్య పరిశ్రమలు, రేవులు, ఎగుమతుల ప్రోత్సాహం శాఖల మంత్రి శ్రీ డి. మునుస్వామి వచ్చే నెల మూడవ తేదీ ఉదయం విజయవాడ నుంచి కారులో పాలకొల్లుకు వెళ్ళి అక్కడ జరిగే స్థానిక కార్యక్రమాలలో పాల్గొంటారు. రాత్రికి విజయవాడకు తిరిగివచ్చి పర్యాటక భవనం పునఃప్రారంభం చేయడం పనిలేపట్టుం వెళ్ళి అక్కడి స్థానిక శాసనసభ్యుని అధ్యక్షతన జరిగే స్థానిక కార్యక్రమాలకు హాజరవుతారు. అయిదవ తేదీ ఉదయం బందరు రేవును సందర్శించి రాత్రికి దావ్లు చేరుకుంటారు అరవ తేదీ ఉదయం పొమ్మిది గంటలనుంచి మధ్యాహ్నం 12గంటలవరకు నూర్యాలంక పొంటురంగంపురంలలో పౌర సహకార సంస్థలను సందర్శించి వాటి కార్యకలాపాలను పరిశీలిస్తారు.

సాయంత్రం అరు గంటలకు దావ్లలో జరిగే అఖిలభారత స్వాతంత్ర్యయోధుల సన్మానసభకు హాజరుఅవుతారు. ఆ రాత్రి దావ్లలో వుండి పర్నాడు ఉదయం బాడ రేవును పెడతారు. తరువాత అక్కడినుంచి పల సహకార సంస్థలను సందర్శిస్తారు. రాత్రి ఎనిమిది గంటలకు చిలకలూరిపేటకు వస్తారు. ఎనిమిదవ తేదీన హైదరాబాదుకు తిరిగి వస్తారు.

వారు వారి అయిదవ క్లస్టర్ పథకమును 28-10-1974తేదీన తాడేపల్లిగూడెం (ఆం. ప్ర.)లో (ప్రధాన కార్యాలయము) తెరచుచున్నారు.

దానికి ఉప శాఖలు దిగువ ప్రదేశములలో కలవు : ఆరుగొలను, దండగర్రు, మాధవరం, సవాట్‌పాలెం, కృష్ణాయపాలెం మరియు అల్లంపురం

త్వరలో ప్రారంభం : 1. కాప్ర-సైనిక్‌పురి (హైద్రాబాద్‌జిల్లా) 2. బీగంబజార్(హైద్రాబాద్) 3. కొచ్చిన్-ఎర్నాకులం(కేరళ)

ది ఆంధ్ర బ్యాంక్ లిమిటెడ్
సెంట్రల్ ఆఫీస్ : సుల్తాన్ బజార్ :: హైద్రాబాద్ (ఆం ప్ర)

యం. వి. సుబ్బారావు, జనరల్ మేనేజరు — కె. కె. నారాయణ్, చైర్మన్

"మీరు రసాయనిక ఎరువులు ఎంత వేసారన్నది కాదు- అవి సరిగ్గా వేసారా అని!"

సరియైన పద్ధతి మరియు సమతుల్యంతో పాటు సామాన్యపు మోతాదులో రసాయనిక ఎరువులేస్తే, అధిక దిగుబడి వస్తుంది. అతిగాకుండా పద్ధతుగా మరియు సమతుల్యతతో ఉంటే, ఎక్కువ మోతాదుల్లో రసాయనిక ఎరువు వేసినా తక్కువ దిగుబడుల్ల వస్తాయి.

గుర్తుంచుకోవలసిన ముఖ్యాంశాలు :
- మీ భూమికి కావలసిన రసాయనిక ఎరువు ఆవశ్యకత కోసం భూసార పరీక్ష చేయించండి. దీనివలన తక్కువ ఖర్చుతో ఎక్కువ దిగుబడులు వస్తాయి. మీ జవారీ ప్రత్రికతో సంప్రదించి మీ భూమి యొక్క లోపాన్ని, జవారి వ్యవసాయ పరిశోధన కార్యాలయంలో ఉచితంగా పరీక్ష చేయించుకోండి—ఇది వ్యవసాయ రంగం కోసం ఒక మనసైన సేవ.
- పర్సికొట్ట ఎరువు, కంపోస్టు, పశిన పెంట-వీటిని బాగా లాభదాయకంగా వినియోగించుకోండి. పప్పు దినుసుల పంటలు పెంచటం, క్రిమి సంబంధమైన పదార్థాల పద్ధతులలో సాగుచెయ్యటం వల్ల భూసారం పెరిగి, రసాయనిక ఎరువుకు అదనంగా తోడ్పడుతుంది.
- అధిక దిగుబడినిచ్చే విత్తనాలను వాడండి.
- లభ్యమయ్యే నీటిని లాభదాయకంగా వాడండి.
- రసాయనిక ఎరువులు వేసే పద్ధతులు, తరుణం, నీటికి సంబంధించిన మార్పులను శ్రద్ధగా పాటించండి.
- కలుపు తీసి పంటను కాపాడండి. క్రిమి కీటకాల నుంచి, రోగాల నుంచి మీ పంటను రక్షించండి.
- పంట కోసే విధానం సరియైనది అవలంబించండి.

జువారి అగ్రో కెమికల్స్ లిమిటెడ్, గోవా.
ప్రాంతీయ విక్రయ కార్యాలయాలు : బెంగుళూరు, ఢిల్లీ, హుబ్లీ, నాగపూర్, పూనా, సికింద్రాబాద్

JAI KISAAN

ఓ.టి.ఎ.-ZUA.35-140 TL (R)